జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 13 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 159 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 23:09:45 వరకు నక్షత్రంశతభిష - 20:46:16 వరకు కరణంవణిజ - 10:55:14 వరకు, విష్టి - 23:09:45 వరకు పక్షంకృష్ణ యోగంశోభన - 23:22:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మహారాష్ట్ర సీఎస్‌తో సంజయ్ జాజు భేటీ

**తెలంగాణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చ**

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బుధవారం ముంబైలో మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రంలో మిగతా 2లో..

## మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేల్చిన కమిటీ

**పార్లమెంటరీ కమిటీ ప్యానల్ విచారణలో సంచలన విషయాలు వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): ఇంట్లో భారీగా నోట్ల కట్టలు లభించిన కేసులో ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేలారు. అతడిపై మోపిన అభియోగాలు అన్నీ నిజమేనని లోక్‌సభ మిగతా 2లో..

### ఎన్‌డీఎస్‌ఏ సూచనలు
# పాటించాలి

**గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించాలి**

**ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర ఎత్తిపోయాలి**

**సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి ఉంచాలి**

**అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం**

**నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం సమీక్ష**



హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవెలియన్‌లో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే సుందరిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో నీరు నిల్వ చేయడం లేదన్నారు. మేడిగడ్డతో పాటు సుందిళ్ల బ్యారేజీలోనూ అనేక లోపాలు ఉన్నట్లు తేలిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పగా, మూడు బ్యారేజీల మిగతా 12లో..

## సీఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ భేటీ

- ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి
- అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి మిగతా 12లో..

## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

- మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం
- డిఫాలర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి
- పౌరసరఫరాల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక మిగతా 12లో..

# మళ్లీ గులాబీ గూటికి!?..

## ఫిరాయింపుదారుల్లో అసంతృప్తి!?




**అధికార పార్టీలోకి మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో అంతర్మథనం మొదలైంది. ఎదో ఊహించుకొని పార్టీ మారి ఎలాంటి ప్రాధాన్యం లేకుండా నిమిత్తమాత్రులు ఉండిపోయామని తెలుసుకొని మళ్లీ సొంత గూటికి వచ్చేందుకు సిద్ధమౌతున్నారు. నియోజక వర్గ అభివృద్ధి కోసమో.. స్వంత ప్రయోజనాలకోసమో.. చెప్పుడు మాటలు నమ్మో.. పదవులు ఆశించో.. అధికార పార్టీలో చేరి ఎలాంటి ప్రాధాన్యం లేకుండా ఉండటమే కాకుండా తమ ఉనికిని కోల్పోయే ప్రమాదంలో ఉన్నామని సందిగ్ధంలో పడ్డారు. ఇక మళ్లీ సొంత గూటికి వెళ్ళాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది.**

**ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం**

తాజాగా పలువురు పార్టీ మారిన ఎమ్మెల్యేలు మీడియా ముందుకు వచ్చి అధికార పార్టీలో వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను బహిరంగంగానే వ్యక్తపరుస్తునారు. వారు చేసే ప్రకటనలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. అధికార పార్టీలో చేరితే నియోజకవర్గాలకు భారీగా నిధులు వస్తాయని, పెండింగ్ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించిన పలువురు ఎమ్మెల్యేలకు అనుకున్న స్థాయిలో ఫలితం కనిపించకపోవడంతో అసంతృప్తి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కొందరు ఎమ్మెల్యేలు తిరిగి బీఆర్ఎస్ వైపు అడుగులు వేయాలనే ఆలోచనలో ఉన్నారన్న ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో మిగతా 2లో..

**సొంత పార్టీలో చేరేందుకు సిద్ధంగా నేతలు**

**తిరిగి బీఆర్ఎస్ పార్టీ వైపుకు అడుగులు!!**

**అధికార పార్టీలో ఇమడలేక ఇబ్బందులు**

**అనవసరంగా మారమంటూ అంతర్మథనం**

## జీఆర్ఎంబీ ఎజెండాపై తెలంగాణ అభ్యంతరం

ఎజెండాలో గత అంశాలను తొలగించాలని డిమాండ్ 12లో



# తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

**ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి**

**కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి**

న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో..

## నగరంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం

- క్యూర్ పరిధిలో 16 నియోజకవర్గాల్లో నిర్మాణం
- ఇందిరమ్మ టవర్ల కు 807.40 కోట్లు ఏర్పాటు
- ఇళ్లకై దరఖాస్తులకు రేపటి వరకు గడువు
- 47 ఏళ్ల చరిత్రలో తొలిసారి టవర్స్ నిర్మాణం
- నేడు భూమిపూజ చేయనున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం భూమి పూజ చేయనున్నారు. కేపీహెచ్‌బీ మిగతా 2లో..

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే

- పథకాలకు చట్టబద్ధత లేదంటూ హైకోర్టులో పిటిషన్
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం




హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): తెలంగాణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత లేదంటూ పిటిషన్ దాఖలైంది. కేవలం జీవోల ద్వారా ఈ పథకాలను అమలు చేస్తున్నారని, చట్టసభల్లో తీర్మానం చేయకుండా తీసుకొచ్చిన పథకాలు చెల్లవని న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. ఈ మిగతా 12లో..



### షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే
# నష్టపోతాం

**అర్ధవంతమైన మార్గంలో సాగితేనే మంచిది**

**జెన్‌జిలకు మోడీ పరోక్ష హెచ్చరికలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ జెన్‌జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని ప్రధాని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్ధవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్ని చేరుకునేందుకు ఫుట్‌బ్రిడ్జ్‌లను వాడకుండా రైల్వే ట్రాక్‌లను దాటుతుంటారని మోదీ గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను మిగతా 12లో..

## మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

**ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ**

న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ మిగతా 12లో..

## కరిబా సరస్సులో బోటు మునక

- 44 మంది మృతి, 27 మంది గల్లంతు!
- ప్రాణాలతో బయటపడ్డ 77 మంది
- ముమ్మరంగా గాలింపు చర్యలు



న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): జింబాబ్వేలోని కరిబా సరస్సులో బోటు మునిగిపోవడంతో 44 మంది మృతి చెందారు. మరో 27 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. అధికారికంగా ఫెర్రీలో 114 ప్రయాణికులు, 5 మంది సిబ్బంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే టికెట్లు తీసుకోని చిన్నారులు ఎంతమంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదు. ఈ బోట్ గరిష్ఠ ప్రయాణికుల సామర్థ్యం 90 మంది మాత్రమే. ఈ ప్రమాదంలో 77 మంది ప్రాణాలతో బయటపడి సరస్సులోని ఒక చిన్న ద్వీపానికి చేరుకోగా, వారిని తీసుకువచ్చేందుకు బోట్లను పంపించారు. గాలింపు చర్యలు కోసం అండర్ వాటర్ బృందాన్ని రంగంలోకి దించారు. జింబాబ్వే - జాంబియా దేశాల సరిహద్దులో ఉన్న కరిబా సరస్సు ప్రపంచంలోనే మిగతా 12లో..

# సంపాదకీయం

## డీ లిమిటేషన్‌తో ప్రజలకు ఒరిగేదేమీ లేదు!

కాలనుగుణంగా నడుచుకోవడం..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవడం పాలకుల కర్తవ్యం. శ్రీరామదంతటి వాడు ప్రజల మనసెరిగి పాలన చేశారు. పూర్వం రాజులంతా అలాగే నడుచుకునే వారు. అలాకాకుండా పీడించిన వారు చరిత్రలో కనుమరుగయ్యారు. నిరంకుశంగా పాలించిన వారు సైతం చరిత్ర లేకుండా పోయారు. భారతదేశంలో అనేకానేక సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. వాటిని పట్టించుకోవడం మానేసిన అధికార, విపక్ష సభ్యులు తమ మానాన తాము సాగుతున్నారు. ఈ మధ్యకాలంలో పార్లమెంట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేవీ పెద్దగా చర్చించడం లేదు. పాలకులు అనుకున్నది మాత్రమే చట్టంగా మారుతోంది. దానిపైనా చర్చలు లేవు. విపక్షాలు కూడా గందరగోళం సృష్టించి బయటపడడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నీరుగారి పోయాయి. ఎవరి పట్టు వారు పట్టడంతో రోజూ సభలను వాయిదా వేయడం మినహా ముందుకు కదలడం లేదు. జంతర్‌మంతర్ ఘటనకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా వచ్చి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా సాగడం లేదు. మరో వైపు పార్లమెంటులో విపక్షాల నినాదాలు, పోడియంలోకి దూసుకుని రావడం, స్పీకర్ ఓంబిర్లా వారించడం నిత్యకృత్యంగా మారాయి. దీంతో సమావేశాలను విపక్ష పార్టీలు కావాలనే స్తంభింపచేస్తున్నాయి. అత్యంతకీలకమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. ఇండియా కూటమి భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలో ఉన్న జార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జితో అధికార పార్టీ సభ్యులకు అవకాశం లభించింది. అందుకే జార్ఖండ్‌పై జవాబ్ దో అంటూ ఎదురుదాడికి దిగారు. అయితే ఇవేవీ ప్రజలకు ఉపయోగపడే వ్యవహారాలు కావు. అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలు రెండూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయనడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల తీరును పత్రికలు, ఛానళ్లు కవర్ చేస్తూ..తమవంతు బాధ్యతను నిర్వహిస్తున్నాయి. నిజానికి వర్షాకాల సమావేశాల్లో ఏవో అద్భుతాలు జరుగుతాయనుకున్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎస్ఐఆర్‌ల బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అనుసంధాన్ బిల్లు మొదలైన వాటిని ఆమోదం పొందేలా మోదీ వ్యూహం సిద్ధం చేసుకున్నారని అంతా భావించారు. నిజానికి ఈ బిల్లులను ఆమోదించేసేందుకు నరేంద్రమోదీ బృందం రంగం సిద్ధం చేసింది. బెంగాల్‌లో విజయం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలను చీల్చి ఒక అనామక పార్టీలో చేరేలా చేశారు. ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన ఎంపీలను తమ వైపుకు లాగారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులను బీజేపీ వైపుకు తిప్పుకున్నారు. తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిన తర్వాత ఇండియా కూటమినుంచి వైదొలగిన డీఎంకేతో బేరసారాలు ఆడారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో కూడా మంతనాలు జరిపారు. ఏ పార్టీనైనా ఎప్పుడైనా చీల్చగల, ఎవరినైనా దెబ్బతీయగల నరేంద్రమోదీ ఏదైనా సాధించగలరని ఎన్డీఏ మద్దతుదారులంతా భావించారు. అంతేకాదు ఇలా తలకిందులు అవుతుందని వారు కూడా భావించి ఉండరు. బహుశా మోదీ కూడా ఇలా జరుగుతుందని ఊహించి ఉండరు. అంతా తాను అనుకున్నట్లుగా సజావుగా సాగిపోతుందని అనుకుని ఉంటారు. నిజానికి పార్లమెంట్ ప్రారంభం రోజే మోదీ సభకు పోటాపోటీ ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కాక్రోచ్ పార్టీ ఉద్యమంతో అంతా తలకిందులయ్యింది. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల ఆందోళన, మోదీని అవహేళన చేయడం, ఆయన ప్రతి చర్యను ప్రశ్నించడం పరిపాటిగా మారిన్ని మోదీ నాయకత్వాన్ని నిలదీస్తూ వచ్చాయి. ఆందోళన ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడం కూడా ఓ రకంగా ఎదురుదెబ్బగానే భావించాలి. ఢిల్లీలో విద్యార్థుల నిరసన దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ప్రకంపనలు సృష్టించడంతో బీజేపీ, సంఘ్‌ను పునరాలోచనలో పడేలా చేశాయనడంలో సందేహం లేదు. ఇప్పుడు దాని ప్రభావంతోనే జార్ఖండ్‌లోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే దీనివెనక ఎవరి హస్తం ఉందన్న ఆరా తీస్తూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పాలకులు ప్రజల మనసెరిగి ప్రవర్తించాలి. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా సాగాలి. ఇప్పటికైనా విద్యార్థుల ఆందోళనలను సానుకూల దృక్పథంతో పరిశీలిస్తే, సమస్యను పరిష్కరిస్తే మంచిది. ఇదొక్కటే కాదు.. అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. నిరుద్యోగం, వైద్యరంగం, అధిక ధరలు, వంటివాటిని యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. డీ లిమిటేషన్ ప్రజలకు అవసరం లేని వ్యవహారం. ఇది కేవలం రాజకీయ పార్టీలకు సంబంధించినదే కనుక దీనిని పక్కన పెట్టడం మంచిది. మహిళా బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సభ్యుల సంఖ్యకే పరిమితం చేయడం మంచిది. ఎంపిలు పెరిగితే ఆర్థిక భారం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఈ దిశగా కృషి చేయకుంటే మోదీ సర్కార్‌కు కష్టాలు తప్పవు. దేశలో పెరుగుతన్న నిరుద్యోగ సమస్యలతో పాటు, అధిక ధరలు, దోపిడీలు, సైబర్ మోసాలు వంటివన్నీ పరిస్కరించదగ్గ సమస్యలే. కనుక వీటిపై మోడీ సర్కార్ దృష్టి సారిస్తే ప్రజలు ఆదరిస్తారు.

# మళ్లీ గులాబీ గూటికి!?..

మొదటిపేజీ తరువాయి..

బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరి తర్వాత మరికొందరు కూడా ఇదే బాట పట్టే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సంప్రదింపులు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం ఉన్నా.. దీనిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత రాలేదు. కామారెడ్డి జిల్లా బీర్కూరులో కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ఊతమిచ్చాయి. తాను మంత్రి పదవి కోసం, డబ్బు కోసం కాంగ్రెస్‌లో చేరలేదని, కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని ఆయన స్పష్టం చేశారు. అయితే తాను ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదన్న అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సమయంలో బాన్సువాడ నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని పోచారం గుర్తు చేశారు. కానీ ఆ హామీలు పూర్తిగా అమలు కాలేదన్న భావన ఆయన వ్యాఖ్యల్లో వ్యక్తమైంది.మంత్రులకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా సీఎం మాటలను పట్టించుకోవడం లేదని ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని అంతర్గత పరిస్థితులపై చర్చకు దారితీశాయి. సీఎం స్వయంగా చెప్పినా పనులు జరగడం లేదని, ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలకంగా వ్యవహరించే వేం నరేందర్‌రెడ్డికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేదని పోచారం పేర్కొన్నట్లు సమాచారం. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అయితే పార్టీ మారిన తర్వాత కూడా కాంగ్రెస్‌లో వారికి పూర్తి స్థాయి రాజకీయ స్థానం దక్కలేదన్న అసంతృప్తి ఉందని వారి అనుచర వర్గాలు చెబుతున్నాయి. నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్థానిక నేతలు, అనుచరుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అధికార పార్టీలోకి వెళ్లిన తర్వాత నిధులు, అభివృద్ధి పనులు వేగంగా వస్తాయని భావించినా.. చాలా చోట్ల పనులు ముందుకు కదలకపోవడం ఎమ్మెల్యేలకు ఇబ్బందిగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కొంతకాలంగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్నట్లు కనిపిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఆయన సోదరుడు బీఆర్ఎస్‌లో చేరడం, ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పనిచేయడం రాజకీయంగా చర్చకు దారితీసింది. పటాన్‌చెరు పరిధిలో బీఆర్ఎస్ మెరుగైన ఫలితాలు సాధించడంతో గూడెం రాజకీయ వైఖరిపై మరింత ఆసక్తి ఏర్పడింది. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఒత్తిడి ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కీలక రోడ్డు పనులు పార్టీ మారి రెండేళ్లు గడిచినా ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడం ఆయనకు ఇబ్బందిగా మారిందని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. గుర్రం లిఫ్ట్ పథకం పనులు చేపట్టడంతో పాటు పలు రిజర్వాయర్ల సామర్థ్యాన్ని పెంచితే నియోజకవర్గానికి ప్రయోజనం కలుగుతుందని ఆయన భావిస్తున్నారు. అయితే ఈ పనుల్లో జాప్యం జరుగుతుండటం ఆయనను కూడా అసంతృప్తికి గురిచేస్తున్నట్లు సమాచారం. ఫిరాయింపు ఎమ్మెల్యేల నుంచి వరుసగా అసంతృప్తి వ్యక్తమవుతుండటంతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ అంశంపై ఆరాతీసినట్టు సమాచారం. పోచారం వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ.. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులతో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు.అయితే ఎమ్మెల్యేల స్థాయిలో పరిస్థితులు అంత సాఫీగా లేవన్న సంకేతాలు మాత్రం కనిపిస్తున్నాయి. పార్టీ మారిన సమయంలో ఉన్న రాజకీయ ఉత్సాహం తగ్గిపోవడం, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంతో సమన్వయం కుదరకపోవడం, అభివృద్ధి పనులకు నిధులు అందకపోవడం, తమ రాజకీయ భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలు వారిని ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో కొందరు ఇప్పుడు తమ నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తున్నారన్న ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. అధికార పార్టీలో చేరిన సమయంలో నియోజకవర్గ అభివృద్ధి, రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న నిర్ణయం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదన్న భావన కొందరిలో బలపడుతున్నట్లు సమాచారం. పోచారం బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయడం, గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌కు దూరంగా కనిపించడం, దానం నాగేందర్ ఇటీవల బీఆరెస్ నాయకత్వాన్ని పొగడటం, సంజయ్ కుమార్, కృష్ణమోహన్‌రెడ్డి నియోజకవర్గ సమస్యలపై ఒత్తిడి ఎదుర్కొంటుండటం.. ఇవన్నీ ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్ అడుగులు ఎటు పడతాయా అన్న ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే నిజంగానే వీరిలో కొందరు తిరిగి బీఆర్ఎస్‌లోకి వెళ్తారా? లేక ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకత్వం అసంతృప్తిని చల్లార్చి వారిని పార్టీలోనే కొనసాగేలా చూస్తారా? అన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రశ్నగా మారింది. అయితే ఈ పార్టీ మార్పు అంశంలో వారు పార్టీ మారడం ఎంతో సమయం పట్టదని.. రానున్న గ్రేటర్ హైదరాబద్ మున్సిపల్ ఎన్నికల లోపు చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## మహారాష్ట్ర సీఎస్‌తో సంజయ్ జాజు భేటీ

మొదటిపేజీ తరువాయి..


కొనసాగుతున్న అభివృద్ధి ప్రగతి, 'రైజింగ్ తెలంగాణ?2047' విజన్ తదితర అంశాలను వివరించారు. తెలంగాణ-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఉన్న సత్సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎండి సి.ఎస్. శెట్టిను ముంబైలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, 'రైజింగ్ తెలంగాణ 2047' లక్ష్యాలు తదితర అంశాలను ఆయన ఎస్‌బీఐ సీఎండీకి వివరించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సంజయ్ జాజు వివరించారు.

## మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేల్చిన కమిటీ

మొదటిపేజీ తరువాయి..

ప్యానెల్ నిర్ధరించింది. అయితే, ఈ విషయంలో అతడిపై ఏ చర్యలు తీసుకుంటారనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి, రిటైర్డ్ జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీలోని 30 తుగ్లక్ రోడ్డులోని ప్రభుత్వ భవనాల్లో నివాసం ఉంటున్నాడు. గత ఏడాది మార్చి 14-15 తేదీల మధ్య అతడి ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వెళ్లి మంటలను ఆర్పేశారు. ఈ ఘటనకు సంబంధించి అప్పట్లో కొన్ని ఫొటోలు బయటపడ్డాయి. సంచలన విషయాలు వెలుగు చూశాయి. అగ్నిప్రమాదం జరిగిన యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నోట్ల కట్టలున్నాయి. ఇంటి స్టోర్ రూమ్‌లో ఈ నోట్ల కట్టలు చాలా వరకు కాలిపోయాయి. కొన్ని ధ్వంసమయ్యాయి. అవన్నీ రూ.500 నోట్ల కట్టలే. ఈ అంశం వివాదాస్పదం కావడంతో పోలీసులు, ఇతర అధికారులు ఆ ఇంటికి వెళ్లి ఆ ప్రదేశాన్ని సీజ్ చేశారు. అప్పటికే ఇంట్లోని సాక్ష్యాలు తారుమారు అయ్యాయి. ఫొటోల్లో కనిపించిన కరెన్సీ నోట్లు ఆ సమయానికి అక్కడ లేవు. మొదట ఈ నోట్ల కట్టలకు, తనకు సంబంధం లేదని యశ్వంత్ వర్మ చెప్పాడు. అసలు, ఈ నోట్లు తన ఇంటికి సంబంధం లేదని చెప్పాడు. అయితే, ఒక రిటైర్డ్ జడ్జి ఇంట్లో భారీగా నోట్ల కట్టలు కనిపించడం సంచలనంగా మారింది. జడ్జిల అవినీతి అంశం తెరమీదకు వచ్చింది. దీంతో ఈ అంశంపై పెద్ద దుమారం రేగింది. చివరకు దీనిపై పార్లమెంట్ స్పందించింది. ఈ అంశంపై విచారణ జరిపేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఒక ప్యానెల్ ఏర్పాటు చేశారు. ఈ ప్యానెల్.. ఈ అంశంపై విచారణ జరిపింది. ఈ విచారణ తర్వాత అతడిని ప్యానెల్ దోషిగా గుర్తించింది. ఇందుకు ప్రధాన కారణాలు ఇవి. ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది.. అది ఎవరిది.. ఆ డబ్బు ఎంత ఉంటుంది.. వంటి వివరాలపై యశ్వంత్ వర్మ సరైన సమాధానం చెప్పలేక పోయారు. ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చిందో తనకు తెలియదన్నాడు. ఇతరులు తన ఇంటిని అక్రమంగా వాడుకునే అవకాశం ఉందని, ఎవరో తనకు తెలియకుండా డబ్బు తన ఇంట్లో పెట్టారని వర్మ చెప్పాడు. తనపై కుట్ర చేసి ఎవరో ఆ నోట్లు తన ఇంట్లో పెట్టారని చెప్పాడు. అయితే, ఇందుకు తగ్గ సాక్ష్యాల్ని ఆయన చూపించలేకపోయారు. ఆయన చెప్పిన సమాధానాలు నమ్మలేని విధంగా ఉన్నాయి. విచారణ ప్యానెల్ కూడా ఆ ఇంట్లోకి బయటి వ్యక్తులు వచ్చి, అంత డబ్బు ఉంచినట్లు ఆధారాలు లేవని తేల్చారు. మరోవైపు కాలిపోయిన నోట్లు తర్వాత కనిపించకపోవడంపై కూడా వర్మ సరైన సమాధానం చెప్పలేకపోయారు. ఈ అంశంలో యశ్వంత్ వర్మను లోక్‌సభ ప్యానెల్ దోషిగా తేల్చింది. వర్మ దోషిగా తేలిన నేపథ్యంలో అతడిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నది ఆసక్తిగా మారింది.

# తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి



మొదటిపేజీ తరువాయి..

'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.

## నీట్ పేపర్ లీక్ వివాదంపై దర్యాప్తు ముమ్మరం

### 13 మందిపై ఢిల్లీ కోర్టులో సీబీఐ ఛార్జ్‌షీట్
### పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): నీట్- యూజీ పేపర్ లీక్ కేసులో సీబీఐ దాఖలు చేసిన అభియోగపత్రాన్ని ఢిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. 13 మంది నిందితులపై దర్యాప్తు సంస్థ సమర్పించిన ఛార్జ్‌షీట్‌ను ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అజయ్ గుప్తా పరిశీలించారు. పేపర్ లీక్‌లపై విచారణకు ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఇటీవలే సీబీఐ తుది ఛార్జ్‌షీట్‌ను వేసింది. 13 మంది నిందితులపై 20వేల పేజీలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టం, 2024 కింద నిందితులపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అభియోగాలపై గురువారం నుంచి వాదనలు వింటామని న్యాయస్థానం తెలిపింది. 360 మంది సాక్షులు, 422 డాక్యుమెంట్లు, 43 భౌతిక సాక్ష్యాలను అభియోగపత్రంలో పొందుపర్చినట్లు సీబీఐ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మీడియా ప్రచురిస్తున్న పేర్లలో కొందరు సాక్షులు మైనర్లు ఉండొచ్చని ఛార్జ్‌షీటులోని కొన్ని భాగాలను పత్రికల్లో నిరంతరం ప్రచురిస్తున్నారని కోర్టుకు సీబీఐ తెలియజేసింది. అయితే, ఈ కేసులో సాక్షుల పేర్లను మీడియా ప్రచురించడంపై న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టులో ఇంకా చెప్పనివి, ప్రస్తుతం ఛార్జ్‌షీటులో భాగంగా ఉన్నవి మీడియాలో బహిర్గతం కావడం



ఆశ్చర్యకరమని కోర్టు పేర్కొంది. బాధ్యతాయుతమైన మీడియా ఇలాంటి పనులు చేయకుండా ఉండాలని సూచించింది. ఇదిలా ఉండగా, పేపర్ లీక్ వ్యవహారంపై ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. పరీక్ష పత్రాల లీకేజీని అరికట్టడానికి, అలాగే లీకేజీ బాధ్యులకు త్వరితగతిన శిక్ష పడేలా చూసేందుకు ఈ ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. కేసుల విచారణలో జాప్యం జరగకుండా, రోజువారీ ప్రాతిపదికన విచారణ జరిపేలా చర్యలు తీసుకోనున్నారు. అలాగే, 2 నుంచి 3 నెలల లోపే కేసుకు సంబంధించిన తీర్పులు ఇచ్చేలా ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పరీక్షల్లో అవకతవకలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'కు కూడా ఇటీవల లోక్‌సభ ఆమోదం లభించింది. ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త సవరణలు తీసుకొచ్చింది. దీని ప్రకారం, ఈ కేసులో దోషులుగా నిర్ధరణ అయితే, గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అలాగే, రూ.10కోట్ల వరకు భారీ జరిమానా విధిస్తారు. ఇక, పేపర్ లీక్‌లను అరికట్టడానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లాగే, ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కూడా కేంద్ర ప్రభుత్వం ఇదివరకే తెలిపింది. పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు మోదీ ప్రకటించారు. ఇందుకోసం అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత భవిష్యత్తుకు హాని చేయాలని చూసేవారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని, యువత సంక్షేమమే తమ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కోసం ఏర్పాటు చేసిన కమిటీ, ప్రధానంగా పరీక్షల సంస్కరణలపై దృష్టి సారిస్తుంది. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఈ కమిటీలో నందన్ నీలేకనితో పాటు ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు అమృత్ లాల్ మీనా సభ్యులుగా ఉన్నారు.

## నగరంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

కాలనీలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. క్యూర్ పరిధిలో 16 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్లతో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టనున్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులకు ఈ నెల 15 వరకు గడువు ఉంది. 47 ఏళ్ల చరిత్రలో తొలి టవర్స్ : హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ 7, 9 ఫేజ్‌లు, గోకుల్ ఫ్లాట్స్ మధ్యలో ఉన్న అత్యంత ప్రైమ్ లొకేషన్‌లో ఈ ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌ను నిర్మిస్తున్నారు. ఒక్కో టవర్‌కు రూ.10.80 కోట్ల చొప్పున వెచ్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగింటికి రూ.43 కోట్లు ఖర్చు చేయనున్నారు. సంవత్సరంలోగా దీనికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని నిశ్చయంతో ఉన్నారు. మంగళవారం అధికారులు విడుదల చేసిన లేఅవుట్ ప్రకారం ఫేజ్ 1, 2 ఇందిరమ్మ ఇళ్లను ఒకే ప్రాంతంలో నిర్మించనున్నారు. రెండు టవర్లకు కలిపి 5.87 ఎకరాల భూమిని కేటాయించారు. ఫేజ్-1 కింద 480, ఫేజ్-2 కింద 600 ఇళ్లు నిర్మించనున్నారు. 1980లో కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు కోసం దసరా సమయంలో పేజ్ 1, 2 ప్రాంతంలో ఇళ్లకు శంకుస్థాపన చేశారు. 47 ఏళ్ల కాలంలో ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ, ఈడబ్ల్యూఎస్ నివాసాలు వేలల్లోనే నిర్మించింది. తొలి గేటెడ్ కమ్యూనిటీగా మలేషియన్ టౌన్‌షిప్ నిర్మాణమైంది. తాజాగా ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టవర్స్ మాదిరి నిర్మించడం హౌసింగ్‌బోర్డు చరిత్రలోనే ఇదే మొదటిసారి. హైదరాబాద్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న మొత్తం 7,340 ఇళ్లకు దరఖాస్తు గడువు ఆఖరు తేదీ ఈ నెల 15 వరకు పొడిగించి విషయం తెలిసిందే. లబ్ధిదారుల ఎంపిక కోసం ఆగస్టు 20న లాటరీ తీయాలని ప్రాథమికంగా నిర్ణయించనున్నారు. ఏడాదిలోపు ఇళ్లను నిర్మించి ఇస్తామని, ఒకవేళ ఇళ్లను కేటాయించని పక్షంలో దరఖాస్తుదారులు స్వీకరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, లాటరీ ప్రక్రియ మాత్రం ఆలస్యం కాకుండా చూడాలని హౌసింగ్ బోర్డుకు మంత్రి సూచించారు. ఈ నెలాఖరు నాటికి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను



చెల్లించిన ధరావతు ఫీజు రూ.10 వేలను తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వ యంత్రాంగం పేర్కొంది. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా 040-24603572 ఫోన్ నెంబరును సంప్రదించాలని ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల ఇళ్ల దరఖాస్తునకు గడువును ఈ నెల 15 వరకు పెంచారు. వరుసగా రెండో శనివారం, బోనాల సెలవులు రావడంతో గడువు పెంచాలని వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోనికి తీసుకుని దరఖాస్తులు ఆదేశించారు. ఇళ్ల కోసం జులై 21 నుంచి ఆగస్టు 15 వరకు మీ సేవ ద్వారా దరఖాస్తులను గృహ నిర్మాణ శాఖ స్వీకరిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో రూ.30-58 లక్షల వరకు ధర పలికే ఫ్లాట్లను ప్రజల సంక్షేమం కోసం కేవలం రూ.6 లక్షలకే ఇస్తున్నట్లు అధికార వర్గం స్పష్టం చేసింది. ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపింది. దరఖాస్తు సమయంలో ఎటువంటి కుల, ఆదాయపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని వెల్లడించింది.

## రాయదుర్గం భూదోపిడీని అడ్డుకుంటాం

### గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం: దాసోజు శ్రవణ్

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): రాయదుర్గంలో జరుగుతున్న ఈ భూ దోపిడీని అడ్డుకుని తీరుతామని దీనిమీద గవర్నర్, సీఐడీ, సీబీఐ దగ్గరికి పోతామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. బుధవారం రాయదుర్గం మల్కం చెరువు ఎదురుగా నిర్మిస్తున్న పీఎం ఏక్తా యూనిటీ మాల్ నిర్మాణ స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. రాయదుర్గంలో రూ.1700 కోట్ల విలువైన 7 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి పీఎం ఏక్తా మాల్ నిర్మాణం పేరుతో తన బినామీ సంస్థలకు ఎలాంటి టెండర్లు లేకుండా కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎంత పెద్ద నేరస్థుడో ఆయనకి కొమ్ము కాస్తున్న అధికారులు కూడా అంతే నేరస్థులని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కోసం గవర్నమెంట్ రూ.200 కోట్లు లోన్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ వాళ్లకు కళ్లే కనబడటం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బినామీ కంపెనీని నడుపుతున్నది ఐఏఎస్ జయేష్ రంజన్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి అని ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు దొంగ అగ్రిమెంట్లు, టెండర్లు చేసి వేల కోట్ల రూపాయలు పందికొక్కుల లాగా దోచుకుని తింటాము అంటే కర్రు కాల్చి అధికారులకు కూడా వాతలు పెడతామన్నారు.

## విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం

### లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అమిత్ షా లేఖ

న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్ష వివాదం, అనంతర విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆయన ఒక అధికారిక లేఖ రాశారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రభుత్వం తరఫున నీట్ అంశంపై చర్చకు అంగీకారం తెలిపారని అమిత్ షా తన లేఖలో గుర్తుచేశారు. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని తీవ్రంగా ఎత్తిచూపడానికి ముందే, ప్రస్తుత సమావేశాల్లోనే 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు, 2026' పై సుదీర్ఘ చర్చ జరిగిందని లేఖలో హోం మంత్రి ప్రస్తావించారు. అయితే ఆ సమయంలో ప్రతిపక్షానికి చెందిన ఏ ఎంపీ కూడా నీట్ పరీక్షల గురించి మాట్లాడలేదని, అయినప్పటికీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మరొకసారి ఈ అంశంపై చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. నా విజ్ఞప్తి ఏమిటంటే... మీరు విపక్షాలతో చర్చించి, పరస్పర అంగీకారంతో నేటి నుంచి ఎంత సమయం, ఎన్ని గంటలు సరిపోతాయని భావిస్తే అంత సమయం కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. కేటాయించిన ఆ సమయంలో నేను సభలో స్వయంగా ఉండి, ఈ అంశంపై చర్చలో పాల్గొనడానికి, విపక్షాల ప్రశ్నలన్నింటికీ సమాధానమివ్వడానికి సిద్ధంగా ఉన్నాను.' అని అమిత్ షా తన లేఖలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, సంభాషణల ద్వారానే పరిష్కారాలు లభిస్తాయి.. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య వ్యవస్థలపై తనకు అపారమైన విశ్వాసం ఉంది.. అలాగే ఈ సభ చర్చలు, సంభాషణల కోసమే ఉందనేది నా నమ్మకమని అమిత్ షా తన లేఖలో రాశారు. కాబట్టి, విపక్ష నాయకులతో చర్చించి, ఈ ముఖ్యమైన విషయంపై మంచి వాతావరణంలో చర్చ జరిగేలా చూడాలని కోరుతున్నానని అమిత్ షా పేర్కొన్నారు. తద్వారా ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాలకు చెందిన గౌరవనీయ సభ్యులందరూ తమ అమూల్యమైన అభిప్రాయాలను, ఆలోచనలను సభకు సమర్పించే అవకాశం కలుగుతుందని అమిత్ షా చెప్పారు.

## ఖానాపూర్ పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రజలు బాధ్యత వహించాలి

**– మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్**
**– ఖానాపూర్‌లో ప్లాస్టిక్ వ్యతిరేకంగా ర్యాలీ**



**ఖానాపూర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :** పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రజలు పూర్తి స్థాయి బాధ్యత వహించాలంటూ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఖానాపూర్ పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లాస్టిక్ నిషేధ ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సురేందర్ రామకృష్ణ,శ్రీనివాస్ శ్యామల వర్ష అంబిక పోశెట్టి మానాలశంకర్ గణపతి రెడ్డి ధీరజ్ చేతన్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎవరు ప్లాస్టిక్ కవర్లను ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా పేపర్ బ్యాగులు ఇతర చే సంచులు వాడాలని చైర్ పర్సన్ మౌనిక అన్నారు.ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల పర్యావరణంలో కాలుష్యం ఏర్పడి అనేక రకమైన సమస్యలు ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని అందరు కలిసి ప్లాస్టిక్ వాడకుండా ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిశుభ్ర మైన ఖానాపూర్ ను నిర్మించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మేక మృతి

**– కాపరి సమయస్ఫూర్తితో తప్పిన ప్రమాదం**



**నేరడిగొండ, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :** మండలంలోని తర్ణం గ్రామానికి చెందిన పశువుల కాపరి దొడ్డి రమేష్ బుధవారం ఎప్పటిలాగే తన మేకలను మేత కోసం సమీపంలోని పొలం వైపు తీసుకెళ్లాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి ఉన్న విద్యుత్ తీగ తగలడంతో ఒక మేక విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే ప్రమాదాన్ని గమనించిన రమేష్ తీవ్ర చాకచక్యంతో, సమయస్ఫూర్తితో వ్యవహరించాడు. తక్షణమే మిగతా మేకలను ప్రమాద స్థలి నుంచి పక్కకు మళ్లించడంతో పెద్ద ప్రమాదం తప్పి, మిగిలిన మేకలు సురక్షితంగా బయటపడ్డాయి. ఈ ప్రమాదంలో తన జీవనాధారమైన మేక చనిపోవడంతో ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితుడు రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తనకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరాడు. విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని తర్ణం గ్రామస్థులు కోరుతున్నారు.

## మహంకాళి అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు



**నేరడిగొండ ఆగస్టు 12 ప్రజాజ్యోతి :** మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చంద్రాపూర్ మహంకాళి అమ్మవారి దర్శనం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధికి అమ్మవారిని ప్రార్థించిన ఎమ్మెల్యే మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చంద్రాపూర్ శ్రీ మహంకాళి అమ్మవారిని బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ అనిల్ జాదవ్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో దంపతులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... శతాబ్దాల చరిత్ర, గోండ్ రాజుల వారసత్వాన్ని కలిగిన చంద్రాపూర్ మహంకాళి ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇచ్చిందన్నారు. గోండ్ రాజవంశ కాలంలో నిర్మితమై, రాణి హీరాయ్ చేతుల మీదుగా పునర్నిర్మాణం పొందిన ఈ ప్రాచీన దివ్యక్షేత్రం మహారాష్ట్రతో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల భక్తులకు నేటికీ గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందని పేర్కొన్నారు.

అమ్మవారి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, బోథ్ నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతంగా ముందుకు సాగాలని మహంకాళి అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కల్వకుంట్ల కవిత సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన

**ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ వైయస్సార్సీపి నాయకులు లోకిని రాము**





**ఖానాపూర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు మాజీ ఎంపీ ఎమ్మెల్సీ కొత్తగా ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి గతంలో బోథ్ మాజీ ఎమ్మెల్యే, చెన్నూర్ నియోజకవర్గ మాజీ మంత్రిలు చెరగా ప్రస్తుతం నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు నియోజకవర్గ మండల కేంద్రానికి చెందిన వైయస్సార్ సిపి అసెంబ్లీ ఇంచార్జ్ లోకిని రాము టిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి భవన్‌లో టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మంత్రి బోడ జనార్ధన్ సమక్షంలో తీర్థం పుచ్చుకోగా గతంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ (వైఎస్సార్‌టీపీ)లో వైఎస్ షర్మిలతో కలిసి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా లోకిని రాము పనిచేశారు. లోకిని రాము 2006లో వార్డు సభ్యులుగా ఎన్నికై కాంగ్రెస్పార్టీ అప్పటి టిఆర్ఎస్ లో పనిచేసి వైఎస్ఆర్సిపిలో కొనసాగుతూ తాజాగా కవిత స్థాపించిన టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఖానాపూర్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బోడ జనార్ధన్, నిర్మల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రప్రకాష్, ఖానాపూర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ సన్నీత్ కుమార్, గంగారం, లోకిని రాజు, మురళి, సత్యనారాయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకిని రాము మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడమే తన లక్ష్యమని అన్నారు. కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు పార్టీ తనకు ఏ బాధ్యత లేదా పదవి అప్పగించినా సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఖానాపూర్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఈ చేరిక దోహదం చేస్తుందా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.

## సమస్యలు పరిష్కరించాలంటూ ఉపాధ్యాయ సంఘాల

**– పోరాట కమిటీ తాసిల్దార్‌కు వినతిపత్రం**



**ఖానాపూర్ ఆగస్టు 12(ప్రజా జ్యోతి) :** పాఠశాల విద్య మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో ఖానాపూర్ తహశీల్దార్ సుజాత రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పాఠశాలలు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టి వినతిపత్రం సమర్పించారు ఇందులో పాఠశాలల ఉపాధ్యాయులకు సంబంధించిన

- ప్రధాన డిమాండ్లు నివేదించారు
- పిఆర్సి నివేదికను వెంటనే జూలై 2023 నుండి అమలు చేయాలని
- ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల డిఎ వెంటనే విడుదల చేయాలి.
- సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.
- పాఠశాలల మూసివేత ఆలోచనను విరమించుకోవాలి.
- ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలంటు - ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.
- సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఈ నెల 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 29న రాష్ట్ర రాజధానిలో వేలాది మంది ఉపాధ్యాయులతో భారీ నిరసన ప్రదర్శనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకటరావు, జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పరాంకుశం మురళీధర్, ఫాజిల్, అంజయ్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు - తాసిల్దార్ సుజాత రెడ్డి

**వాగులో ఇసుక డంపుల స్వీజ్**



**ఖానాపూర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణం రేంకొని వాగులో అక్రమ సరాపరాకు నిల్వ ఉంచిన డంపులను తాసిల్దార్ సుజాత రెడ్డి ఆదేశాల మేరకు సీజ్ చేశారు, ఫిర్యాదు మేరకు హైటెక్ సిటీ ప్రాంతంలోని వాగు లో గల ఇసుకను పట్టణ గిర్దవర్ నగేష్ జిపిఓ బత్తుల ప్రవీణ్ రెవెన్యూ సిబ్బంది దామెర నరసయ్య తదితరులు సందర్శించి తాసిల్దార్ కు సమాచారం అందించి సీజ్ చేశారు వాగుల్లో వంకల్లో ఇసుకను డంపుగా చేసి అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ సుజాత రెడ్డి హెచ్చరించారు.

## సహారా బాధితుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా

**జీరో అవర్‌లో మాట్లాడుతానని ఎంపీ మల్లు రవి హామీ**



**మంచిర్యాల, 12, ఆగస్టు (ప్రజా జ్యోతి) :** సహారా ఇండియాలో ఫిక్స్డ్ డిపాజిట్లు చేసి, కాలపరిమితి పూర్తయి మూడు, నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ తమ సొమ్ము తిరిగి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 13 కోట్ల మంది సహారా బాధితులకు, అలాగే 15 లక్షల మంది సహారా సిబ్బంది, ఏజెంట్లకు తక్షణ న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణకు చెందిన సహారా బాధితులు కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ గౌరవ మల్లు రవిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ నెల 5, 6, 7 తేదీల్లో న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన సహారా బాధితుల ఆందోళనలో పాల్గొనేందుకు మంచిర్యాల జిల్లా నుంచి ఢిల్లీ వెళ్లిన సహారా బాధితులు, న్యూఢిల్లీలోని ఎంపీ మల్లు రవి నివాసంలో ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దృష్టికి సహారా బాధితుల సమస్యలను తీసుకెళ్లి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లేలా పార్లమెంట్‌లో మాట్లాడాలని కోరారు.సహారా సంస్థల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు చేసిన బాధితులు తమ డిపాజిట్ల కాలపరిమితి పూర్తి అయినప్పటికీ సంవత్సరాలుగా డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి బాధితులకు తగిన న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు. అలాగే సహారా సంస్థలపై ఆధారపడి పనిచేసిన సిబ్బంది, ఏజెంట్ల సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

బాధితుల సమస్యలను సానుకూలంగా విన్న ఎంపీ మల్లు రవి, సహారా బాధితుల సమస్యలను పార్లమెంట్ జీరో అవర్‌లో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో సహారా బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, సహారా బాధితుల వేదిక మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, సహారా బాధితుల సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావించేందుకు ముందుకు వచ్చిన ఎంపీ మల్లు రవికి కృతజ్ఞతలు తెలిపారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పల్లె పంచాయతీ పరిపాలనపై
# అడ్డంకుల వల తీరేది ఎన్నడు?



- రహదారులు పంచాయతీ భవనాలు తాగునీరు మౌలిక వసతుల కొరత
- ప్రభుత్వ అనుమతులున్నా శాఖల మధ్య సమన్వయ లోపంతో అభివృద్ధికి ఆటంకాలు
- పలు గ్రామాల సమస్యలపై సర్పంచ్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ

**కొమురం భీమ్ జిల్లా బ్యూరో ప్రతినిధి: ఆగస్టు 12 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులకు అడుగడుగునా ఎదురవుతున్న అడ్డంకులు ఎప్పుడు తొలగిపోతాయన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. గ్రామాల అభివృద్ధికి ప్రధానంగా అవసరమైన రహదారులు పంచాయతీ భవనాలు తాగునీరు డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలు పలు గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని గ్రామాలకు నేటికీ పూర్తిస్థాయి పంచాయతీ భవనాలు అందుబాటులో లేవు ఒకవైపు ప్రభుత్వ అనుమతులు మరోవైపు వివిధ శాఖల అభ్యంతరాలు అనుమతుల ప్రక్రియలో ఆలస్యం కారణంగా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని స్థానిక ప్రజాప్రతినిధులు చెబుతున్న సందర్భంలో ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రికతో కాగజ్నగర్ మండలంలోని లైన్ గూడ గ్రామ సర్పంచ్ రామ్ చందర్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ

ప్రశ్న: గ్రామ పంచాయతీ పరిధిలో ప్రధాన సమస్యలు ఏమిటి ?

సర్పంచ్: మా పరిధిలో గల గ్రామాల రహదారులు తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు పంచాయతీ భవనం వంటి సమస్యలు ఉన్నాయి. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం

ప్రశ్న: గ్రామాల రహదారుల పరిస్థితి ఎలా ఉంది ?

సర్పంచ్: కొన్ని గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వర్షాకాలంలో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల నుంచి మండలాలకు మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు ప్రధాన రహదారులు మెరుగుపడితేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుంది.

**ప్రశ్న:** పంచాయతీ భవనాల నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటి ?

**సర్పంచ్:** కొన్ని గ్రామాల్లో భవన నిర్మాణానికి అవసరమైన స్థలం అనుమతుల విషయంలో సమస్యలు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని చోట్ల రెవెన్యూ అనుమతులు ఉన్నప్పటికీ అటవీ శాఖకు సంబంధించిన అనుమతుల విషయంలో ఆలస్యం జరుగుతోంది. శాఖల మధ్య సమన్వయం ఉంటే పనులు త్వరగా పూర్తవుతాయి.

ప్రశ్న: అటవీ శాఖ అభ్యంతరాల వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయా ?

సర్పంచ్: కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ పరిధి సమస్యలు ఎదురవుతున్నాయి. రోడ్లు భవనాలు వంటి ప్రజా అవసరాల పనులకు అనుమతులు త్వరగా వచ్చేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలి.

ప్రశ్న: రహదారుల అభివృద్ధి ఎందుకు అంత ముఖ్యమని భావిస్తున్నారు ?

సర్పంచ్: రహదారులు బాగుంటే విద్యార్థులు పాఠశాలలకు, రైతులు మార్కెట్లకు, ప్రజలు ఆసుపత్రులకు సులభంగా వెళ్లగలుగుతారు. రహదారుల అభివృద్ధి జరిగితేనే గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం, రవాణా రంగాలు మరింత అభివృద్ధి చెందుతాయి.

ప్రశ్న: తాగునీటి సమస్యపై మీ చర్యలు ఏమిటి ?

సర్పంచ్: ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. పనిచేయని బోర్లు, నీటి సరఫరా వ్యవస్థలను గుర్తించి మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త నీటి వనరులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నాం

ప్రశ్న: పల్లె ప్రగతికి ప్రభుత్వం నుంచి మీ ప్రధాన డిమాండ్ ఏమిటి ?

సర్పంచ్: గ్రామీణ రహదారులు, పంచాయతీ భవనాలు, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఎదురవుతున్న శాఖల అనుమతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.

ప్రశ్న: గ్రామ ప్రజలకు మీ సందేశం ఏమిటి ?

సర్పంచ్: గ్రామ అభివృద్ధి ఒక్కరి బాధ్యత కాదు. ప్రజలు సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే పల్లె ప్రగతి సాధ్యమవుతుంది. ప్రజలు తమ సమస్యలను పంచాయతీ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం మా వంతు కృషి చేస్తాం

**అడ్డంకులు తొలగితేనే అభివృద్ధి :**

గ్రామాల నుంచి మండలాలకు మండలాల నుంచి జిల్లాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు పంచాయతీ భవనాల నిర్మాణం తాగునీరు పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ కోరుతున్నారు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెంచి అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తే పల్లె ప్రగతి మరింత వేగంగా సాగుతుందని పేర్కొన్నారు.



## వృద్ధాప్య పెన్షన్ దరఖాస్తులు స్వీకరించి వెంటనే మంజూరు చేయాలి

**– సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**
**– పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలి**
**– సెప్టెంబర్ 1 చలో ఢిల్లీని జయప్రదం చేద్దాం**
**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్**

**మంచిర్యాల, 12, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణలో వయోవృద్ధులకు పెన్షన్లు అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరించడం దారుణమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్ విమర్శించారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వస్తున్న వృద్ధుల నుంచి అప్లికేషన్లు కూడా స్వీకరించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. పాత మంచిర్యాలలో సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రజా పోరు యాత్రను ప్రారంభించిన సందర్భంగా నగేష్ మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఉన్న పేదలకు పెన్షన్ ప్రభుత్వం దయతో ఇస్తున్న భిక్ష కాదని, వారి జీవన భద్రతకు సంబంధించిన హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి వయోవృద్ధుడి నుంచి వెంటనే పెన్షన్ దరఖాస్తులు స్వీకరించి, అర్హతను పరిశీ లించి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని హెచ్చరించారు.

అదేవిధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ యజమానులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తోందని నగేష్ విమర్శించారు. ఒకే పని చేస్తున్న కార్మికుల మధ్య వేతనాల్లో తేడాలు చూపడం అన్యాయమని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సెప్టెంబర్ 1న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జోగుల మల్లయ్య, మేకల దాసు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల రాజేశ్వరరావు, నర్సింగరావు, పూజారి రామన్న, బొడ్డు లక్ష్మణ్, కొత్తపల్లి మహేష్, దేవి పోచన్న, వేముల సంతోష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల హక్కులు,రక్షణపై న్యాయ అవగాహన

మల్దకల్ ఆగస్టు 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిన్నారుల సంక్షేమం,రక్షణకు సంబంధించి జాతీయ న్యాయ సేవా సంస్థ (నల్సా) అమలు చేస్తున్న పథకాలు,ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవా సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో ఎల్కూర్ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్,మల్దకల్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ డి.లక్ష్మన్న స్వామి ముఖ్య వక్తగా పాల్గొని చిన్నారుల హక్కులు,ఉచిత న్యాయ సహాయం,పోక్సో చట్టం–2012, బాల్య వివాహాల నిషేధ చట్టం–2006, బాల







కార్మికుల నిషేధం, నియంత్రణ చట్టం,విద్యా హక్కు చట్టం–2009 (ఆర్ టి ఈ),జువెనైల్ జస్టిస్ చట్టం–2015 తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రతి చిన్నారి సురక్షితమైన,హింస రహిత వాతావరణంలో జీవించే హక్కు కలిగి ఉన్నారని లక్ష్మన్న స్వామి తెలిపారు.చిన్నారులు లేదా బాలికలు శారీరక,మానసిక,లైంగిక వేధింపులకు గురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, ఉచిత న్యాయ సహాయం కోసం నల్సా టోల్‌ఫ్రీ నంబర్ 15100ను వినియోగించుకోవచ్చని వివరించారు.సోషల్ మీడియా,ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని,అపరిచితులతో వ్యక్తిగత వివరాలను పంచుకోకూడదని విద్యార్థులకు సూచించారు.సైబర్ మోసాలు,ఆన్‌లైన్ వేధింపులు, నకిలీ ఖాతాలు,డిజిటల్ బ్లాక్‌మెయిల్ వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుడ్ టచ్–బ్యాడ్ టచ్, పాఠశాలలు,కళాశాలల్లో సురక్షిత వాతావరణం, ఫిర్యాదు వ్యవస్థ,మానసిక ఆరోగ్యం,బాలికల భద్రత,విద్య ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు.చిన్నారుల హక్కులను పరిరక్షించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ప్రభుత్వ శాఖలు,సమాజం సమిష్టిగా బాధ్యత వహించాలని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో డి సి పి ఓ శ్రీ నరసింహ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీలత,జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు రమేష్,చైల్డ్‌లైన్ ప్రతినిధులు శివలీల,సరోజ,బరోసా సెంటర్ ప్రతినిధి శ్వేత,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహనకు బైక్ ర్యాలీ

మహబూబ్‌నగర్, ఆగస్టు 12( ప్రజా జ్యోతి బ్యూరో ): హెచ్ఐవీ /ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మహబూబ్‌నగర్ జిల్లాలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే పోస్టర్, క్యూ ఆర్ కోడ్‌లను ఆవిష్కరించిన అనంతరం బైక్ ర్యాలీని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగ అజ్మీరా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవీ నివారణ, సురక్షితమైన ఆరోగ్య ప్రవర్తన, ముందస్తు పరీక్షలు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించడమే






కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. హెచ్ఐవీకి సంబంధించిన అపోహలను తొలగించి, సరైన ఆరోగ్య సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. అవసరమైన వారు ముందస్తుగా పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డా. రాజు, డా. శంకర్, డా. పులి విద్య, హెల్త్ ఎడ్యుకేటర్ హన్మంతు, సుభాష్ చంద్రతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జమిస్తాపూర్‌లో రీసర్వే పనుల పరిశీలన

మహబూబ్‌నగర్, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ): మహబూబ్‌నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్ గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ బుధవారం పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న రీసర్వే ప్రక్రియ, ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



క్యాడాస్ట్రల్ పరిధిలో లేని గ్రామాల్లో చేపడుతున్న రీసర్వే పనులను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, భూ రికార్డుల నవీకరణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ పరిశీలనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్, మహబూబ్‌నగర్ రూరల్ మండల తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలోకి ప్రవేశించిన రాజీవ్ గాంధీ జ్యోతి సద్భావన యాత్ర

## 35వ రాజీవ్ గాంధీ జ్యోతి సద్భావన యాత్రకు కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలు, జాతీయ సమైక్యత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహించిన 35వ రాజీవ్ గాంధీ జ్యోతి సద్భావనా యాత్ర బుధవారం తెలంగాణలోకి ప్రవేశించింది.
35వ రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్రకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి యాత్ర కాగడను అందుకొని ఘన స్వాగతం పలికారు. రాజీవ్ గాంధీ జాతీయ సమైక్యత,మత సామరస్యం,జాతీయ సమగ్రత, ఉగ్రవాదం మరియు విభజనవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం వంటి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాజీవ్ అమర జ్యోతి ఆర్గనైజర్ దొరై నాయకత్వంలో ఆగస్టు 9న శ్రీపెరంబుదూర్ నుంచి ప్రారంభించినటువంటి 35వ రాజీవ్ గాంధీ జ్యోతి సద్భావన యాత్ర రాయచూరు నుంచి నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండలం మీదుగా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాగనూర్ మండల అధ్యక్షులు శివరాం రెడ్డి తో పాటు





పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి తెలంగాణ కర్ణాటక సరిహద్దులో గల క్రిష్ణ బ్రిడ్జి వద్ద యాత్ర కాగడను అందుకొని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి రాజీవ్ అమర జ్యోతి ఆర్గనైజర్ దొరై స్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షులు ఈడ్డి శ్రీనివాస్ గౌడ్,పట్టణ అధ్యక్షులు రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ అమర జ్యోతి ఆర్గనైజర్ దొరై మాట్లాడుతూ రాజీవ్ ఇప్పటికీ దేశ ప్రజల హృదయాల్లో నిలిచారని,ఆయన జ్ఞాపకార్థంగా ఈ యాత్రను తమిళనాడు పెరంబుదూర్ నుంచి కర్ణాటక, తెలంగాణ,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మీదుగా అమర జ్యోతిని ఢిల్లీకి తీసుకువెళ్తున్నామని అన్నారు. రాజీవ్ జయంతి రోజైన ఈ నెల 20న ఈ జ్యోతిని సోనియా,రాహుల్, ప్రియాంక, మల్లికార్జున ఖర్గేకు అందజేస్తామని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నేత రాజీవ్ గాంధీ అని అన్నారు. పంచాయతీ రాజ్ చట్టంతో పాటు మహిళల కోసం ప్రత్యేకమైన పథకాలను రూపొందించారని తెలిపారు. రాజీవ్ గాంధీ కృషి వల్లనే మన దేశ భవిష్యత్తు మారిందని చెప్పుకోవతున్నారు. ఆయన ముందుచూపు వల్లనే ఈనాడు భారతదేశంలో అటు కంప్యూటర్స్ కానీ, సైన్స్, స్పేస్, డిఫెన్స్ కానీ డెవలప్మెంట్ చేసింది మన మాజీ ప్రధాని రాహుల్ గాంధీరే అని అన్నారు. ఆనాడు 18 ఏళ్ల యుక్త వయసులోనే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్న ఆలోచన చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ, అందరూ చదువుకోవాలి మన దేశం అన్ని రంగాలలో ముందుండాలని కోరుకున్న వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. ఈరోజు రాష్ట్రంలో రాజీవ్ ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన సాగుతున్నదన్నారు. నేడు తెలంగాణలోకి ప్రవేశించిన 35వ రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్ర నేటి నుండి ఆగస్టు 15 వరకు రాష్ట్ర ప్రజలకు రాజీవ్ గాంధీ ఆశయాలు ప్రజలకు తెలిసే విధంగా ఈ రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర కొనసాగుతున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి లభ్యతను బట్టి పంటలు వేయాలి

- వరికి వెళ్లొద్దు.. ఆరుతడి పంటలే మేలు
- ఎగువ నుంచి ఇన్‌ఫ్లో వస్తేనే సాగునీరు.. లేకుంటే 'ఆన్–ఆఫ్' పద్ధతి: మంత్రి జూపల్లి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రస్తుత నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని అధిక నీటి అవసరమయ్యే వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులను చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు. వనపర్తి కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, సాగునీటి, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్షించారు.

**ఎగువ నుంచి నీరు వస్తేనే..**

జూరాల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఆర్డీఎస్, కేఎల్ఐ, భీమా తదితర ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటిమట్టాలు, రానున్న రోజుల్లో తాగు, సాగునీటి అవసరాలపై చర్చించారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ప్రస్తుతం ప్రాజెక్టులకు వరద రావడంతో నీటి నిల్వలు పెరిగాయని అధికారులు తెలిపారు. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీటి విడుదల జరిగితేనే దిగువ ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో వస్తుందని, ప్రస్తుతం అక్కడి నుంచి నీటి విడుదల నిలిచిపోయిందని వివరించారు.






**వరికి బదులు ఆరుతడి: మంత్రి జూపల్లి**

వర్షాలు కురవకపోతే డిసెంబరు వరకు వానాకాలం పంటలకు నీరు అందించడం కష్టమవుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. నీటి లభ్యతపై స్పష్టత లేని పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు వెళ్లకుండా మినుము, వేరుశనగ, ఆయిల్‌పామ్ తదితర ఆరుతడి పంటలను ఎంచుకునేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఎగువ నుంచి ఇన్‌ఫ్లో తగ్గితే 'ఆన్–ఆఫ్' పద్ధతిలో నీటిని విడుదల చేయాల్సి ఉంటుందని తెలిపారు.

**నీటి వివరాలు వెల్లడించాలి: మంత్రి వాకిటి శ్రీహరి**

ప్రాజెక్టులకు ఎంత నీరు వస్తోంది.. ఎంత విడుదల చేస్తున్నారనే వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వాస్తవ పరిస్థితులను రైతులకు స్పష్టంగా తెలియజేసి, అందుబాటులో ఉన్న నీటికి అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకునేలా చూడాలని సూచించారు.

**బోర్లు రీచార్జ్ అయ్యేలా.. ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కేఎల్ఐ ద్వారా శ్రీశైలం నీటిని వనపర్తి రైతులకు అందించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. నార్లాపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లను పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా నింపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే వరి వేసిన రైతులను ఆదుకునేందుకు కొంతమేర సాగునీరు విడుదల చేయాలని, కొత్తకోట మండలంలోని శంకరసముద్రం రిజర్వాయర్‌ను నింపాలని కోరారు.

**'ఆన్–ఆఫ్' పద్ధతిలో నీరు విడుదల చేయాలి: ఎమ్మెల్యే బండ్ల**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జూరాల, నెట్టెంపాడు నుంచి వారానికి మూడు రోజులు 'ఆన్–ఆఫ్' పద్ధతిలో నీరు విడుదల చేయాలని కోరారు.

**మోటార్లను వెంటనే బాగు చేయాలి: ఎమ్మెల్యే జీఎంఆర్**

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ బోర్లపై ఆధారపడి వరి సాగు చేస్తున్న రైతులకు ఆన్–ఆఫ్ నీటి విడుదలతో బోర్లు రీచార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. కోయిల్‌సాగర్‌లో మరమ్మతులకు గురైన మోటార్లను వెంటనే బాగు చేయాలని కోరారు.
రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కాలువల్లోకి ఒకసారి నీరు విడుదల చేస్తే రైతులు వరి నాట్లు వేసే అవకాశం ఉందని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. భవిష్యత్తులో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకునేలా రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల్లో నీటి లభ్యత ఆధారంగా పంటల ప్రణాళిక రూపొందించుకునేలా చైతన్యపరచాలని సూచించారు. సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లాల కలెక్టర్లు, సాగునీటి, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అపోహలు తొలగించి సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలి:అదనపు కలెక్టర్ మధు మోహన్

## హెచ్ఐవీపై అవగాహనతోనే నివారణ సాధ్యం

గద్వాల ఆగస్టు 12(ప్రజా జ్యోతి ప్రతినిధి): హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవడంతో పాటు,సరైన సమాచారాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ మధు మోహన్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలీని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ప్రారంభించారు.పాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్,బ్రేక్ ఫ్రీ పోస్టర్లను ఆవిష్కరించి,యువతకు హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సరైన అవగాహనే నివారణకు మొదటి అడుగు అని అన్నారు. వ్యాధిపై ఉన్న అపోహలు,భయాలను తొలగించి ప్రతి ఒక్కరికీ వాస్తవమైన సమాచారాన్ని చేరవేయాలని చించారు.హెచ్ఐవీపై అనుమానం ఉన్నవారు ఎలాంటి సంకోచం లేకుండా పరీక్షలు,కౌన్సెలింగ్,వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.హెచ్ఐవీతో జీవిస్తున్న వారిని వివక్షకు గురిచేయకుండా గౌరవం,మానవతా దృక్పథంతో చూడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న అవగాహన,పరీక్షలు,కౌన్సెలింగ్,చికిత్సా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా యువత,విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం ద్వారా హెచ్ఐవీ నివారణపై సమాజంలో మరింత చైతన్యం తీసుకురావచ్చని తెలిపారు.యువత స్వయంగా అవగాహన పొందడంతో పాటు ఇతరులకు కూడా సరైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు."అవగాహన పెంచుదాం–అపోహలను తొలగిద్దాం–హెచ్ఐవీని నివారిద్దాం"అని అదనపు కలెక్టర్ సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంధ్య కిరణ్మయి,వైద్య సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశైలం నీటిని కేఎల్ఐ ద్వారా ఇవ్వాలి

- ఇప్పటికే వరి సాగు చేసిన రైతులను ఆదుకోవాలి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా శ్రీశైలం నీటిని పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ) ద్వారా అందించే అవకాశాలను పరిశీలించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు. ఇప్పటికే వరి సాగు చేసిన రైతులను ఆదుకునేందుకు అవసరమైన మేరకు సాగునీరు అందించాలని సూచించారు. నీటి లభ్యతను బట్టి భవిష్యత్‌లో ఆరుతడి పంటల వైపు రైతులను మళ్లించి, ముందుగానే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జరిగింది. రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు,




ప్రాజెక్టుల నీటి నిల్వలు, సాగు, తాగునీటి అవసరాలపై సమీక్షించారు. కేఎల్ఐతో రిజర్వాయర్లను నింపాలి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నార్లాపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లను నింపేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. నీటిపారుదల అధికారులు సమన్వయంతో పనిచేసి కొంతమేర నీటిని విడుదల చేస్తే ఇప్పటికే వరి సాగు చేసిన రైతులు నష్టపోకుండా బయటపడే అవకాశం ఉంటుందన్నారు. కొత్తకోట మండలంలోని శంకర సముద్రం రిజర్వాయర్‌ను కూడా నింపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మండలంలోని వివిధ గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**రాయపర్తి ఆగస్టు 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కుక్కల రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ ఏకాశీల హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న సందర్భంగా వారిని హాస్పిటల్ లో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. అలాగే మండలంలోని పేరుకవేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోమ్మెర వీరస్వామి గౌడ్ మాతృమూర్తి భద్రమ్మ అనారోగ్యంతో బుధవారం మరణించగా ఆమె అంత్యక్రియలలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం శివరామపురం గ్రామం సుభాష్ తండాలో శనివారం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూక్య సర్వన్ తండ్రి వసురాం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి నివాళులర్పించి అంత్యక్రియలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పూస మధు, లేతాకుల రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, మాజీ సర్పంచ్ చిన్నాల రాజబాబు, నాగపురి సోమన్న, భూక్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు..

– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి..





**హనుమకొండ, జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 16న పరకాల పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటిం చనున్న నేపథ్యంలో ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

బుధవారం హనుమకొండ కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్యశారదలతో కలిసి రెండు జిల్లాల ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటనకు సంబంధించి శాఖల వారీగా చేపడుతున్న ఏర్పాట్లు, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వేదిక, సభా ప్రాంగణం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సేవలు, అగ్నిమాపక చర్యలు, భద్రత, హెలిప్యాడ్ తదితర అంశాలపై సమీక్షించారు. భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పార్కింగ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. సభా ప్రాంగణంలో తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య బృందాలు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యుత్, అగ్నిమాపక, రవాణా తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

సమావేశంలో అదనపు కలెక్టర్లు రవి, గణేష్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌తో పాటు రెండు జిల్లాల డీఆర్‌డీవోలు, జెడ్పీ సీఈవోలు, పోలీస్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, అగ్నిమాపక, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు



– ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతలపై కుల వివక్షపై జరగబోవు సామాజిక ఉద్యమాలు ఉంటాయని సమ సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. అదే కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గౌరవ అధ్యక్షుడుగా కాల్వ రాజ సమ్మయ్య, అధ్యక్షుడు గా పేట గంగారం, ఉప అధ్యక్షుడుగా పేట రాజు, కార్యదర్శిగా తోటపల్లి శ్రీను, మరియు ఎడపల్లి గ్రామ గౌరవ అధ్యక్షులుగా కన్నూరి గట్టయ్య, అధ్యక్షులు చేకూర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చేకూర్తి అశోక్, కార్యదర్శి చేకూర్తి బాపు,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, మోతే సాంబయ్య, అత్కూరి సారయ్య, పేట దేవేందర్ కొలుగురి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ





ఆత్మకూరు, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) : భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "హర్ ఘర్ తిరంగా" మరియు తిరంగా ర్యాలీ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ సమైక్యతను, దేశభక్తి భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించాలని పిలుపునిచ్చారు. త్రివర్ణ పతాకాన్ని చేతబూని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, ఉత్సాహం ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతదేశం పట్ల తమకున్న గౌరవాన్ని, జాతీయ పతాకంపై ఉన్న అభిమానాన్ని విద్యార్థులు ఘనంగా చాటుకున్నారు. "విద్యార్థులే దేశ భవిష్యత్తు. విద్యార్థుల శక్తి, ప్రతిభ, క్రమశిక్షణ, దేశభక్తితోనే భారతదేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది" అని అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలు పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశభక్తిని చాటుతూ విద్యార్థులు నిర్వహించిన తిరంగా ర్యాలీ ఆత్మకూర్ మండల కేంద్రంలో ఉత్సాహ భరితంగా సాగిన ర్యాలీ, దేశభక్తిని జాతీయ స్ఫూర్తిని నింపింది. భారతదేశం కోసం ప్రాణాలర్పించినటువంటి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ మరియు దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాన్లను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది

ఈ తిరంగా ర్యాలీలో ఆత్మకూరు మండల కేంద్రంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దేశభక్తి స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, ఆర్టీఐ కన్వీనర్ ఎదులపురం శ్రావణ్ కుమార్, మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శులు బయ్యా పైడి ఆచార్య, రవ్వ శివప్రసాద్, జిల్లా నాయకులు సముద్రాల రవి,మామునూరి శ్రీనివాస్, టింగిలికారి సత్యనారాయణ,ఊగ సాయి కృష్ణ, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, మండల నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, పూజారి రవీందర్, బొల్లేపల్లి రాజు గౌడ్, ముద్దర గోపాల్, జక్కుల మహేందర్, తిప్పని రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ బలభద్ర దినేష్, బూత్ అధ్యక్షులు యదా కుమార్, కిరణ్, సర్దార్, రజినీకాంత్ రాచర్ల నరేష్, పోగుల యాదగిరి, రాజేందర్, మాలగం, స్వామి, సునీల్ రెడ్డి, సునీల్, వేల్పుగొండ రవి,సుధాకర్, రత్నాకర్, కైలాసపతి, వాడికార్ రాజు, ప్రవీణ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో ఘనంగా తిరంగా ర్యాలీ..





**పరకాల, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ పరకాల పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో బుధవారం తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్, మండల శాఖ అధ్యక్షుడు కాసాగాని రాజకుమార్ నాయకత్వంలో ప్రభుత్వ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సర్కిల్ వరకు కొనసాగింది. ర్యాలీలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని దేశభక్తి నినాదాలతో కదం తొక్కారు. జాతీయ జెండాల రెపరెపలు, విద్యార్థుల నినాదాలతో పరకాల పట్టణం మార్మోగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకుడు గుజ్జ సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. జాతీయ జెండా ప్రతి భారతీయుడి గర్వానికి ప్రతీక అని, దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం, దేశభక్తి భావాలను బలోపేతం చేయడమే తిరంగా ర్యాలీ ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ర్యాలీలో విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొనడం పట్ల గాజుల నిరంజన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పీ జయంతీలాల్, దేవునూర్ మేఘనాథ్, జిల్లా కోశాధికారి రామన్న, కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, బెజ్జంకి పూర్ణచారి, ఆకుల లావణ్య శ్రీధర్, చందుపట్ల రాజేందర్‌రెడ్డి, మిడిదొడ్డి నరేష్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, పి. మల్లారెడ్డి, దంచనాదుల కిరణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మెంతుల సురేష్ తదితర నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలో రైతు పొలాన్ని సందర్శించి,

## పంటల సాగు తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ





**రఘునాథపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** బహుళ అంతస్తుల సాగు విధానాలతో రైతులు అధిక ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాఅన్నారు. బుధవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలం, కోమల్ల గ్రామంలో బహుళ అంతస్తుల వ్యవసాయ విధానంలో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్న రైతు మంద రాములు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు.

సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో రైతు చేపడుతున్న వివిధ రకాల పంటల సాగు విధానం, సాగునీటి సదుపాయాలు, పంటల నిర్వహణ, దిగుబడులు, మార్కెటింగ్, తదితర అంశాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ వ్యవసాయ క్షేత్రంలో మునగ, సపోటా, సీతాఫలం, అరటి, అంజీర్, నిమ్మ వంటి ఉద్యాన పంటలతో పాటు బీరకాయ, సొరకాయ, తదితర కూరగాయల పంటలను రైతు సాగు చేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ఒకే భూమిలో వివిధ రకాల పంటలను సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందే విధంగా చేపడుతున్న బహుళ అంతస్తుల సాగు విధానాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు.

రైతుతో మాట్లాడిన కలెక్టర్, వివిధ పంటల సాగుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఏమైనా సబ్సిడీ (లేదా) ఇతర ప్రోత్సాహకాలు అందాయా? సాగు కోసం రైతు చేసిన పెట్టుబడి ఎంత? పంటల నిర్వహణకు ఎంత ఖర్చు అవుతోంది? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయ క్షేత్రానికి ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం గురించి కూడా ఆరా తీశారు. పంటలకు అవసరమైన నీటిని పొదుపుగా వినియోగిస్తూ, ప్రతి మొక్కకు తగిన మోతాదులో నీరు అందేలా డ్రిప్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటార్‌కు సంబంధించిన ఖర్చు, నీటి లభ్యత, సాగునీటి వినియోగ విధానాన్ని కూడా కలెక్టర్ ఆరా తీశారు.

రైతులు పండించిన ఉత్పత్తులకు స్థానికంగా మాత్రమే కాకుండా సమీప మార్కెట్లు, రైతు బజార్లు, ఇతర విక్రయ కేంద్రాల్లో మెరుగైన ధర లభించేలా మార్కెటింగ్ అవకాశాలను అన్వేషించాలని సూచించారు.

పంటలను పురుగులు, తెగుళ్ల నుంచి రక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

కూరగాయల పంటలకు అవసరమైన పందిర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. బీరకాయ, సొరకాయ, వంటి తీగజాతి కూరగాయలకు పందిర్లు ఏర్పాటు చేయడం ద్వారా మొక్కల పెరుగుదల మెరుగుపడి, పంట నాణ్యత పెరగడంతో పాటు పురుగులు, తెగుళ్ల ప్రభావాన్ని కొంత మేర నియంత్రించవచ్చని తెలిపారు.

గ్రామంలో ఇలాంటి వినూత్న వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న రైతులను గుర్తించి, వారి అనుభవాలను ఇతర రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు.

ఈ పరిశీలనలో డీఏఓ అంబికా సోనీ, డీఆర్డీఓ భాస్కర్, కేవీకే శాస్త్రవేత్త రమ్య, ఉద్యానవన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్ పట్టణ నీటి నిర్వహణ విధానాలు స్ఫూర్తిదాయకం..

కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్..





**హనుమకొండ, జిల్లా ప్రతినిధి ఆగస్టు 12, (ప్రజాజ్యోతి) :** పట్టణాల్లో నీటి భద్రతను బలోపేతం చేయడంతో పాటు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ఇజ్రాయెల్ అనుసరిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న విధానాలు, సమర్థవంతమైన పాలనా వ్యవస్థలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 8వ తేదీ వరకు ఇజ్రాయెల్‌లోని వివిధ నగరాల్లో అర్బన్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై నిర్వహించిన అధ్యయన పర్యటనలో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్‌లో పట్టణ నీటి నిర్వహణ, నీటి సంరక్షణ, మురుగునీటి శుద్ధి, పునర్వినియోగం, నీటి మౌలిక వసతుల నిర్వహణ వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి కొరతను సవాలుగా కాకుండా సాంకేతికత, ఆవిష్కరణలు, సమర్థవంతమైన పాలన ద్వారా అవకాశంగా మార్చుకోవడంలో ఇజ్రాయెల్ అనుభవాలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. సముద్రపు నీటిని శుద్ధి చేసి వినియోగించడం, శుద్ధి చేసిన మురుగునీటిని దాదాపు 90 శాతం వరకు వ్యవసాయ అవసరాలకు పునర్వినియోగించడం, ఆధారిత నీటి మౌలిక వసతుల మ్యాపింగ్, నాన్-రెవెన్యూ వాటర్‌ను 5 శాతం కంటే తక్కువ స్థాయిలో నియంత్రించడం వంటి విధానాలు పట్టణ నీటి నిర్వహణలో ఇజ్రాయెల్ సాధించిన పురోగతికి నిదర్శనమని తెలిపారు. అదేవిధంగా నదుల పునరుజ్జీవనం, పట్టణ జల వనరుల పరిరక్షణ, నీటి నాణ్యత పర్యవేక్షణ, ఎడారీకరణ నివారణకు చేపడుతున్న పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నీటి నిర్వహణలో విస్తృతంగా వినియోగిస్తున్న తీరును అధ్యయనం చేసినట్లు తెలిపారు. అధ్యయన పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్‌లో భారత రాయబారి శ్రీ జె.పి. సింగ్‌ను కలుసుకుని భారత్--ఇజ్రాయెల్ సహకారం, ముఖ్యంగా పట్టణ నీటి నిర్వహణ రంగంలో ఇరు దేశాల మధ్య ఉన్న అవకాశాలు, అనుభవాలపై ఆయన నుంచి విలువైన సూచనలు, అభిప్రాయాలను తెలుసుకున్నట్లు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా పొందిన అనుభవాలు వరంగల్ నగర అండర్‌గ్రౌండ్ సీవరేజ్ సిస్టమ్ తాగునీటి సరఫరా వ్యవస్థ బలోపేతం, ఆధారిత నీటి మౌలిక వసతుల నిర్వహణ, నాన్-రెవెన్యూ వాటర్ తగ్గింపు, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం, పట్టణ చెరువులు, కుంటలు, ఇతర జల వనరుల పునరుద్ధరణ వంటి కార్యక్రమాల్లో ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అధ్యయన పర్యటనలో ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో పాటు ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్తీ, దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ డైరెక్టర్లు, పట్టణాభివృద్ధి రంగానికి చెందిన అధికారులు, పాల్గొన్నారు.

## లాదళ్లలో విద్యుదాఘాతంతో గేదె మృతి



**దామెర, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** దామెర మండలం లాదళ్ల గ్రామంలో విద్యుదాఘాతానికి గురై పాడి గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన పాడి రైతు చింతం శ్వేతకు చెందిన గేదె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు. గేదె మృతితో సుమారు రూ.లక్ష మేర నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. పాడి గేదె మృతితో తమ కుటుంబానికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆమె పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదంలో పశువును కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించాలని బాధితురాలు కోరారు. సంబంధిత అధికారులు ఘటనను పరిశీలించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోక పోవటం, ట్రాన్స్ ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయక పోవటం మూలంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలి..

సీఎం దృష్టికి తీసుకెళ్లాలి : ఇంగిలి వీరేష్‌రావు..



**పరకాల ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** పరకాలను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే దశాబ్దాల ప్రజల ఆకాంక్షను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని యువ నాయకుడు ఇంగిలి వీరేష్‌రావు కోరారు. ఈ నెల 16న సీఎం పరకాలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా ఏర్పాటు కోసం ఆయనపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. 2016లో రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పరకాలను జిల్లా చేయాలని వినతిపత్రం అందజేశామని, ఆ సమయంలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రత్యక్ష సాక్షిగా ఉన్నారని గుర్తు చేశారు. నాటి హామీని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించేలా ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో నాగెల్లి రంజిత్, దాసరి సాయి, కృపేందర్‌రెడ్డి, నిఖిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సభ్యుడి సంక్షేమమే ప్రెస్ క్లబ్ ధ్యేయం..

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రతీ సభ్యుడి సంక్షేమమే తమ కమిటీ ధ్యేయమని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. ప్రమాదవశాత్తూ మృతిచెందిన క్లబ్ సభ్యుడు, దివంగత డెస్క్ జర్నలిస్ట్ రబ్బానిపాషా కుటుంబానికి యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా 10.57 లక్షలు చెక్కును అందించేందుకు క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన వేముల నాగరాజు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ అందించిన ఘనత గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు, టీయూడబ్ల్యూజే-ఐజేయూ యూనియన్ కే దక్కిందని అన్నారు. సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు చేయించిన భీమా ఒక కుటుంబానికి ఆసరాగా నిలవటం గొప్పవిషయం అని చెప్పారు. గత ఏడాది సభ్యులకు చేసిన భీమాను ఈ ఏడాది కూడా రెన్యూవల్ చేయించేందుకు తమ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అనంతరం దివంగత జర్నలిస్ట్ రబ్బానిపాషా కుటుంబసభ్యులకు భీమా చెక్కును యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, క్లబ్ కమిటీ, యూనియన్ల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులతో కలసి అందించారు. రబ్బానిపాషా కుటుంబానికి క్లబ్ అండగా నిలుస్తుందని వారికి ఇన్సూరెన్స్ పాలసీ కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి బొల్లారం సదయ్య కోశాధికారి బొళ్ల అమర్,ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం కుమార్, బొడిగె శ్రీను, అల్లం రాజేష్ వర్మ,యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు, సంపేట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, పోడిచెట్టి విష్ణువర్ధన్,ఈసీ సభ్యులు,వీరగోని హరీష్, జనగాని ఆంజనేయులు, ఎండి నయీంపాషా,కమటం వేణుగోపాల్, నన్నపనేని భరత్ కుమార్, మంచాల రాజు, విజయరాజ్,ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, రాష్ట్ర నాయకులు గాడిపెల్లి మధు, పీవీ మదన్ మోహన్, సంగోజు రవి, వల్లాల వెంకటరమణ, కంకణాల సంతోష్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, సోమనర్సయ్య, పిన్నా శివకుమార్, సాక్షి ఎడిషన్ ఇంచార్జ్ వర్ధెల్లి లింగయ్య, ఉర్దూ జర్నలిస్టుల అసోసియేషన్ బాధ్యులు గుల్షన్, సాజీద్ పాషా,సయీద్, నయీం, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ డీఎం సతీష్, ఏడీఎం సంతోష్, సందీప్, వర్ధినేని లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్సురెన్స్ ప్రతినిధులు భీమా విశిష్టతను, ఇన్సూరెన్స్ చేసిన పాలసీ ప్రయోజనాలను వివరించారు.

# 91 ఏళ్లుగా విద్యార్థి సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాటం

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఆగస్టు 12,( ప్రజాజ్యోతి ):
దేశంలో విద్యార్థుల సమస్యలపై 91 ఏళ్లుగా పోరాడుతున్న సంస్థ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏఐఎస్ఎఫ్




91వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. ముందుగా ఎండీ సారియా అనే విద్యార్థిని ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బంటు వెంకటేశ్వర్లు మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పొదిల శ్రీనివాస్, జిల్లా యాదగిరి లనుఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏ ఐ ఏస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా యశ్వంత్ మాట్లాడుతూ గత 91 ఏళ్లుగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని పోరాటా లనునిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సంతోష్,రామ్ చరణ్,అబ్దుల్ ఏఐవైఎఫ్ నాయకులు ఆకారపు లోకేశ్, కార్తీక్ ,బంటు లోకేశ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటలతో అధిక లాభాలు....జిల్లా కలెక్టర్

-పంట మార్పిడితో అధిక లాభాలు

-వరికి బదులుగా ఆరుతడి పంటలు వేసుకోవాలి

-రైతులతో మాట మంతిలో మాట్లాడుతున్న కలెక్టర్

హుజూర్ నగర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)
ఉద్యానవన పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నందు పవర్ అన్నారు. బుధవారం హుజూర్నగర్ మండలం శ్రీనివాసపురంలో ప్రొఫెసర్ డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ )తన వ్యవసాయ క్షేత్రంలో 5 ఎకరాలలో గత 6 ఏళ్ల క్రితం వేసిన డ్రాగన్ ఫ్రూట్ తోటను ఆర్డీవో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు.పంట మార్పిడి ద్వారా భూమికి ఉపశమనం కలుగుతుంది. ఎప్పుడు నీటిలో తడిసే వరి కాకుండా ఆరుతడి పంటలు వేయడం ద్వారా భూమిలోని భూసారం ద్వారా బలం



చేకూరి ఆరతడి పంటలు బాగా పండుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం లక్కవరం గ్రామ రైతు వెంకటరెడ్డి సాగు చేస్తున్న మిర్చి, బంతి, కురగాయల సాగును పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత, మండల వ్యవసాయ అధికారిని రావిరాల స్వర్ణ, ఏ డి ఏ ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకుతో సంప్రదాయాల పరిమళం

## సంప్రదాయాలను కాపాడుతూ.. భావితరాలకు అందించాలి

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా, జె.ప్రసన్న కుమారి

గరిడేపల్లి,ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):
గోరింటాకుతో సంప్రదాయాలను కాపాడుతూ,వాటి పరిమళాన్ని భావితరాలకు అందించాలని పీ.ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. జె. ప్రసన్న కుమారి అన్నారు.ఆషాఢ మాసంలో నిర్వహించే 'ప్రతి ఇంట గోరింట'పండుగను పురస్కరించు




కుని బుధవారం పాఠశాలలో 'ప్రతి తరగతి గోరింట'కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ.. మన సంస్కృతి,సంప్ర దాయాల ను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఆషాఢ మాసంలో గోరింటాకుకు ఉన్న ప్రాధాన్యతతో పాటు ఆరోగ్య పరిరక్షణలో దాని ఉపయోగాల ను విద్యార్థులకు వివరించారు. మన సంప్రదాయాలను ఈ తరానికి అందించే వారసులమ ని,విద్యార్థులు వాటిని నేర్చుకు ని భావితరాలకు అందించే వార సులుగా నిలవాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా య సిబ్బంది నాగరాజు,సతీష్ కుమార్,శైలజ,వెంకటేశ్వర్లు, వీరభద్రం,విష్ణువర్ధన్,డా.కందు ల శివకృష్ణ,డా.శ్రవణ్తో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

## - ఎంపిడిఓ శేషగిరి శర్మ

మిర్యాలగూడ,ఆగస్టు 12, ( ప్రజాజ్యోతి ):
వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు నాటిన మొక్కలను ప్రతి ఒక్కరు సంరక్షించు కోవాలని మిర్యాలగూడ ఎంపిడిఒఎం.శేషగిరిశర్మ కోరారు. మంగళవారం మిర్యాలగూ డమండలం ఊట్లపల్లి గ్రామంలో వనమహోత్సవం, కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద



ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ముఖ్యం కాదని తదుపరి వాటిని సంరక్షించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం సాగుతున్నదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.శేఖర్ రావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఎపిఒ సూర్య నాయక్, ఈసి కళావతి, చంద్రకళ పాల్గొన్నారు.

# రూ.6 కోట్లతో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాములు!

- తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం
- మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం: ఎమ్మెల్యే సామేల్
- రూ.29 కోట్లతో కోర్టు భవనానికి కృషి
- ఫైర్స్టేషన్ నిర్మాణానికి చర్యలు
- త్వరలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం
- 3 వేల ఎకరాల సీలింగ్ భూమి.. 2 వేల మంది రైతులకు!
- నూతనకల్, మద్దిరాల మండలాల్లో భూముల పంపిణీకి ఏర్పాట్లు
- 15 వేల మెట్రిక్ టన్నుల గోదాముల స్థలంతో పాటు కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలన

తుంగతుర్తి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని మల్లన్న గుట్టలపై గిడ్డంగుల సంస్థల ఆధ్వర్యంలో సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు





చేపట్టిన అనంతరం తుంగతుర్తి నియోజకవ ర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవస రమైన ప్రభుత్వ సంస్థలు, రహదారులు, వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావ డమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

**రూ.29 కోట్లతో కోర్టు భవనం:**

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రూ.29 కోట్ల అంచనా వ్యయంతో నేషనల్ హైవే 365 లో కోర్టు భవన నిర్మాణానికి కృషి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కోర్టు భవనం అందుబాటు లోకి వస్తే ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు.

**ఫైర్స్టేషన్.. వంద పడకల ఆసుపత్రి:**

నియోజకవర్గ కేంద్రంలో ఫైర్స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

**డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి:**

తిమ్మాపురం నుంచి వెంకేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**3 వేల ఎకరాల సీలింగ్ భూమి పంపిణీ:**

నూతనకల్, మద్దిరాల మండలాల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ దేశ్ముఖ్ జేన్నారెడ్డి కుటుంబానికి చెందిన సుమారు 3 వేల ఎకరాల సీలింగ్ భూమిని 2 వేల మంది రైతులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మద్దిరాల మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పానుగంటి నరసింహారెడ్డి, మద్దిరాల మండల అధ్యక్షుడు పచ్చిపాల వెంకన్న, నూతనకల్ అధ్యక్షుడు మల్లారెడ్డి, పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, పాల్వాయి నాగరాజు, దీప్లా నాయక్, నల్లు రామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

## ప్రాంతీయ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి

## అంబేద్కర్ చౌరస్తాలో గ్రామస్తుల నిరసన

తుంగతుర్తి, ఆగస్టు 12,(ప్రజా జ్యోతి): ప్రాంతీయ గ్రామమైన గొట్టిపర్తిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని





డిమాండ్ చేస్తూ గొట్టిపర్తి మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో బహుజన ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు చింతకుంట్ల హరిబాబు అధ్యక్షతన గ్రామస్తులు నిరసన చేపట్టారు. బుధవారం గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి, మండల కేంద్రం ఏర్పాటు చేయాలనే తమ డిమాండ్ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇది నిరసన కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామ సర్పంచ్ చిలకల వెంకన్న మంజుల హాజరై సంఘీభావం వ్యక్తం చేసి మాట్లాడారు. గొట్టిపర్తి గ్రామం చుట్టుపక్కల గ్రామాలకు భౌగోళికంగా అనుకూలంగా ఉండటంతో పాటు, ప్రజలకు రవాణా పరంగా కూడా అందుబాటులో ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. గొట్టిపర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, విద్య, వైద్యం, రెవెన్యూ తదితర సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.
ప్రస్తుతం వివిధ ప్రభుత్వ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో ప్రజలు సమయం, డబ్బు వృథా చేసుకోవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గొట్టిపర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే పరిసర ప్రాంతాల అభివృద్ధికి కూడా మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలు, భౌగోళిక పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని గొట్టిపర్తిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు తమ డిమాండ్ ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సోమన్న, మండల సాధన కమిటీ సభ్యులు చింతకుంట్ల పరమేష్, కోతి కోటి యాకయ్య,సురేష్, నగేష్, శంకర్, నిమ్మల కృష్ణ, పాశ, శరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.ఎస్.ఆర్ రంగనాథన్ జయంతి జాతీయ గ్రంథపాలకుల దినోత్సవ వేడుకలు

భువనగిరి ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ,కార్యాలయంలో "భారత గ్రంథాలయ పితామహుడు" డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ 132వ జయంతిని పురస్కరించుకుని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని నేషనల్ లైబ్రేరియన్ 'డే ) ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి యాదాద్రి భువనగిరి,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎం.డి. ఓవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ ముఖ్య అతిథిగా హాజర య్యారు.ముందుగా డా,ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారతదేశంలో గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి, సమాజంలో పఠనాసక్తిని పెంపొందించ డానికి డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన ప్రతిపాదించిన గ్రంథాలయ శాస్త్ర ఐదు సూత్రాలు (ఐదు లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ )



నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రామాణికంగా నిలుస్తు న్నాయని పుస్తకాలు కేవలం జ్ఞాన భాండాగారాలు మాత్రమే కాకుండా, విద్యార్థులు,యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దు కోవడానికి మార్గదర్శకాలు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు, నిరుద్యోగులకు జిల్లాలోని అన్ని గ్రంథాల యాల్లో నాణ్యమైన పుస్తకాలు మరియు వసతులు అందుబాటులో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. పాఠకులు,విద్యార్థులు, డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చు కోవాలని, జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో వినియో గించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, శాఖా గ్రంథపాలకులు సిబ్బంది, పాఠకులు, మరియు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట మార్పిడి తప్పనిసరి

## ఎంపీడీవో మల్సూర్ నాయక్.

నడిగూడెం, ఆగస్టు 12 ప్రజా జ్యోతి:
ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ రైతులకు సూచించారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో మొక్కజొన్న సాగుకు ముందుకు వచ్చిన రైతు యలక రామిరెడ్డి వ్యవసాయ భూమిని సర్పంచ్ దున్నా శ్రీనివాస్తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ సూచనల మేరకు రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించి ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. వరి సాగుతో నష్టపోయే పరిస్థితి రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అనిల్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఏఈఓ వెంకటరెడ్డి, జీపీఓ కోటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, రైతు యలక రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రూపా రెడ్డి హత్యతో ఉలిక్కిపడ్డ కొండమల్లేపల్లి.. నిందితుల కోసం పోలీసుల వేట

- తలపై బలమైన దాడి.. శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు సమాచారం
- ఫోన్ కాల్ వివరాలపైనా పోలీసుల ఆరా.. నిందితుల కోసం ముమ్మర గాలింపు

కొండమల్లేపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నాగార్జున పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రూపా రెడ్డి (51) దారుణ హత్యకు గురైన ఘటన తీవ్ర కలకలం రేపింది. పట్టణంలోని జేబీ కాలనీలో నివాసం ఉంటున్న రూపా రెడ్డి మంగళవారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో మృతి చెందినట్లు సమాచారం.రూపా రెడ్డి తలపై బలమైన వస్తువుతో దాడి చేసిన ఆనవాళ్లతో పాటు శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. దీంతో ఈ హత్య పక్కా ప్రణాళికతో జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.హైదరాబాద్లో ఉన్న ఆమె భర్త రాత్రి రూపా రెడ్డికి ఫోన్ చేయగా ఆమె ఫోన్కు స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చిన ఆయన ఇంట్లో అద్దెకు ఉంటున్న వారికి ఫోన్ చేసి విషయం తెలుసుకోవాలని కోరారు. వారు ఇంటికి వెళ్లి చూడగా రూపా రెడ్డి రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం





అందుకున్న డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ పోలీసు సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీ లించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలను సేకరించారు.హత్య జరిగిన సమయంలో ఇంటి పరిసరాల్లో ఎవరెవరు ఉన్నారు, రూపా రెడ్డికి ఇటీవల ఎవరెవరి నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయి ఎవరితో ఆమె మాట్లాడారు,అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆమె ఫోన్కు సంబంధించిన కాల్ వివరాలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ వివరాల ఆధారంగా దర్యాప్తులో కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.రూపా రెడ్డి గత 28 సంవత్సరాలుగా నాగార్జున పబ్లిక్ స్కూల్లో విధులు నిర్వహిస్తూ విద్యారంగంలో సేవలందిస్తున్నారు. అలాంటి వ్యక్తి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దారుణ హత్యకు గురికావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపో యారు. ఈ ఘటనతో కొండమల్లేపల్లి పట్టణ ప్రజలు ఉలిక్కిపడ్డారు.రూపా రెడ్డి హత్యకు అసలు కారణం ఏమిటన్నది ప్రస్తుతం మిస్టరీగా మారింది. వ్యక్తిగత కక్షలు, ఆర్థిక లావాదేవీలు, పాత వివాదాలు తదితర అంశాలతో పాటు ఇతర కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు ముందు, తర్వాత అనుమానితుల కదలికలు, ఫోన్ కాల్ వివరాలు, సీసీ కెమెరా దృశ్యాలు, ఘటనా స్థలంలో లభించిన ఆధారాలను పోలీసులు పరిశీలిస్తు న్నట్లు తెలిసింది.ఏ చిన్న విషయానికైనా ప్రాణాలు తీసే స్థాయికి హింస పెరుగుతున్న పరిస్థితులు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళ దారుణ హత్యకు గురికావడం మరింత భయాందో ళనకు గురిచేస్తోంది. ఈ ఘటనకు పాల్పడిన వారిని ఎంతటి వారైనా గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.నిందితులు ఏ స్థాయిలో ఉన్నా వదిలిపెట్టకుండా పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని పోలీసులు స్పష్టం చేసినట్లు సమాచారం. కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

# వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



దామరచర్ల, ఆగస్టు 12,( ప్రజాజ్యోతి ):
దామరచర్ల మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి (50)మృతి చెందిన సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు మండల కేంద్రంలో జాన్ పహాడ్ వెళ్లే మార్గంలో అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో సుమారు 50 సంవత్సరాలు వయసుగల కుర్తి తెలియని వ్యక్తి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నల్ల పాయింట్,తెల్ల చొక్కా ధరించి ఉన్నాడు. మృతుని ఆచూకీ తెలిసినవారు వాడపల్లి ఎస్సై 8712670191 నెంబర్ కు గానీ, స్టేషన్కు గాని సమాచారం అందజేయాలని ఎస్ హెచ్ ఓ కోడిరెక్క జోజి తెలిపారు.

# నీట్, జేఈఈలకు బీసీ విద్యార్థులకు ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణ

● ఈ నెల 16 వరకు దరఖాస్తుల స్వీకరణ

కామారెడ్డి టౌన్ ఆగస్టు 12 ప్రజాజ్యోతి జంగంపల్లిలో ఇంటర్ పూర్తి చేసిన బీసీ విద్యార్థులు జాతీయ స్థాయి వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు సాధించేందుకు మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లాంగ్‌టర్మ్ రెసిడెన్షియల్ శిక్షణ అందించనున్నట్లు బీసీ గురుకులాల ఉమ్మడి కామారెడ్డి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త సి. రాధిక తెలిపారు. బీసీ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆమె సూచించారు.

**నీట్, జేఈఈ-2027కు ప్రత్యేక శిక్షణ**

నీట్-యూజీ, జేఈఈ-2027 ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా లాంగ్‌టర్మ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన, నీట్, జేఈఈ-2026లో మెరుగైన ప్రతిభ కనబరిచిన బీసీ విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని రాధిక తెలిపారు. విద్యార్థులకు పరీక్షలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు సబ్జెక్టుల వారీగా నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ అందించనున్నారు.

**మెరిట్ ఆధారంగా ప్రవేశాలు**

శిక్షణకు విద్యార్థులను మెరిట్, అందుబాటులో ఉన్న సీట్ల ఆధారంగా ఎంపిక చేయనున్నారు. దరఖాస్తుల సంఖ్య అధికంగా ఉన్నట్లయితే స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదని పేర్కొన్నారు.

**బాలికలు, బాలురకు ప్రత్యేక కేంద్రాలు**

రాష్ట్రవ్యాప్తంగా బాలికలకు నీట్‌లో 100 సీట్లు, జేఈఈలో 40 సీట్లు, బాలురకు నీట్‌లో 50 సీట్లు, జేఈఈలో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాలికలకు నాగోల్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలో, బాలురకు అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలో లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నారు.

**ఉచిత వసతి, స్టడీ మెటీరియల్**

శిక్షణ పొందే విద్యార్థులకు ఉచిత వసతి సదుపాయంతో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందించనున్నారు. నిపుణులైన అధ్యాపకులతో ప్రత్యేక ప్రణాళిక ప్రకారం తరగతులు నిర్వహిస్తారు. విద్యార్థుల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ మాక్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహించి నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేయనున్నారు.

**16వ తేదీ వరకు దరఖాస్తులు**

ఈ నెల 9వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు రాధిక తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఎంజెప్ఎఝ్మఎఅంంఅశీఅం.శీతీస్త్ర వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా అర్హత కలిగిన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీసీ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణను బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సి. రాధిక కోరారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభ కలిగిన విద్యార్థులు మంచి కోచింగ్‌కు దూరం కాకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ మాక్, గ్రాండ్ టెస్టుల్లో మెరుగైన ఫలితాలు సాధించి నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ప్రముఖ వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా కృషి చేయాలని ఆమె తెలిపారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో సర్పంచ్ ఆకస్మిక తనిఖీలు

● చిన్నారుల సంరక్షణ, పౌష్టికాహారం, విద్యపై నిర్లక్ష్యం వద్దు
● ఉదయం 9 గంటలకు పిల్లలను ఇళ్ల నుంచి తీసుకురావాలి ● సాయంత్రం 4 గంటలకు సురక్షితంగా ఇంటికి చేర్చాలి
● ఆటలు, పాటలతో విద్యాబోధన అందించాలి ● శబ్దిపూర్ సర్పంచ్ రేకులపల్లి పద్మ







కామారెడ్డి టౌన్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలం, శబ్దిపూర్: గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడంతో పాటు చిన్నారులకు మెరుగైన విద్య, పౌష్టికాహారం, సురక్షితమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా గ్రామ కార్యదర్శి లింగం, వార్డు సభ్యులతో కలిసి శబ్దిపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో చిన్నారుల హాజరు, వారికి అందుతున్న పౌష్టికాహారం, విద్యాబోధన, పరిశుభ్రత, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సర్పంచ్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల విషయంలో సిబ్బంది పూర్తి బాధ్యత తీసుకోవాలని సర్పంచ్ రేకులపల్లి పద్మ సూచించారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఆయాలు చిన్నారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని అంగన్వాడీ కేంద్రాలకు తీసుకురావాలని, సాయంత్రం 4 గంటలకు పాఠశాల నుంచి తిరిగి వారి ఇళ్ల వద్దకు సురక్షితంగా తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. చిన్నారులు ఇంటి నుంచి కేంద్రానికి వచ్చిన సమయం నుంచి తిరిగి ఇంటికి చేరే వరకు వారి భద్రత, ఆరోగ్యం, విద్య, ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.

**ప్రతిరోజూ మెనూ ప్రకారం పౌష్టికాహారం**

అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ వంట చేయాలని సర్పంచ్ పద్మ ఆదేశించారు. చిన్నారులకు నాణ్యమైన, వేడిగా, పరిశుభ్రంగా తయారు చేసిన ఆహారం అందించాలని సూచించారు. పిల్లలకు భోజనం వడ్డించడం మాత్రమే కాకుండా చిన్నారులు సక్రమంగా ఆహారం తీసుకుంటున్నారా లేదా అనే విషయాన్ని కూడా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పర్యవేక్షించాలని అన్నారు. చిన్నారులు భోజనం చేయడంలో ఇబ్బంది పడితే వారికి స్వయంగా తినిపించేలా సిబ్బంది శ్రద్ధ చూపాలని సూచించారు.

**చిన్నారుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ**

అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ ఎంతమంది చిన్నారులు హాజరవుతున్నారనే విషయాన్ని కచ్చితంగా తెలుసుకోవాలని సర్పంచ్ పద్మ తెలిపారు. హాజరు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, కేంద్రానికి వచ్చే పిల్లల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అనేక రకాల వసతులు, పౌష్టికాహారం, విద్యా కార్యక్రమాలు అందిస్తోందని తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రాల్లో పిల్లల సంఖ్య మరింత పెరిగేలా అంగన్వాడీ సిబ్బంది తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు.

**ఆటలు, పాటలతో విద్యాబోధన**

చిన్నారులకు కేవలం పుస్తకాల ద్వారా కాకుండా ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, వినోదాత్మక కార్యక్రమాల ద్వారా విద్యాబోధన అందించాలని సర్పంచ్ పద్మ సూచించారు. చిన్న వయసులోనే పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచేందుకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఆటపాటలతో కూడిన అభ్యాసం ద్వారా చిన్నారులలో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందేలా అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులతో ప్రతిరోజూ వివిధ రకాల ఆటలు ఆడించడం, పాటలు పాడించడం, కథలు చెప్పడం, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పిల్లలు ఆనందంగా కేంద్రానికి వచ్చేలా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని సూచించారు.

**పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యం**

అంగన్వాడీ కేంద్రాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ పద్మ సూచించారు. చిన్నారులు కూర్చునే ప్రదేశం, వంటగది, తాగునీటి ప్రదేశం, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రత విషయంలో అంగన్వాడీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పిల్లలకు ఏమైనా అనారోగ్య సమస్యలు కనిపిస్తే వెంటనే తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పిల్లల పట్ల ప్రేమతో, బాధ్యతతో పనిచేస్తేనే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.

**గ్రామాభివృద్ధి పనుల పరిశీలన**

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ అనంతరం సర్పంచ్ రేకులపల్లి పద్మ గ్రామంలోని పలు ప్రాంతాలను కూడా సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న వివిధ పనులు, ప్రజలకు సంబంధించిన సమస్యలు, గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

గ్రామంలో విద్య, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, అంగన్వాడీ కేంద్రాలు తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ పద్మ పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో శబ్దిపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, గ్రామ కార్యదర్శి లింగం, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ ఆకస్మిక తనిఖీతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, చిన్నారుల సంరక్షణపై మరింత బాధ్యత పెరిగిందని గ్రామస్థులు పేర్కొన్నారు.



# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణీ మృతి బంధువుల తీవ్ర ఆందోళన, ఉద్రిక్తత



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు గర్భిణీ ప్రాణాలు కోల్పోయిందంటూ మృతురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం బద్రిగూడెం గ్రామానికి చెందిన 33 సంవత్సరాల అనిత అనే తొమ్మిది నెలల గర్భిణీని ప్రసవం కోసం ఈ నెల 10వ తేదీన కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. గత మూడు రోజులుగా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్న ఆమెకు, బుధవారం ఉదయం 5 గంటల సమయంలో అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి మృతి చెందిందని వైద్యులు తెలిపారు. ఆసుపత్రిలో బాగానే ఉన్న అనిత అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఉదయాన్నే ఆసుపత్రికి చేరుకున్న బంధువులు ఆవరణలో ఆందోళన చేపట్టారు. గత మూడు రోజులుగా డెలివరీ చేయకుండా వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించడం వల్లే అనిత ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు. మూడు రోజులుగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఒక్కసారిగా ఏ విధంగా చనిపోతుందని ప్రశ్నిస్తూ ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన సంబంధిత డాక్టర్లు, వైద్యాధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మృతురాలి బంధువులు డిమాండ్ చేశారు. బంధువుల ఆందోళనతో ఆసుపత్రి ఆవరణలో కొంతసేపు తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సంగారెడ్డి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులతో మాట్లాడి పరిస్థితులను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

### సబ్ సెంటర్‌కు వచ్చే ప్రజలకు
# మెరుగైన వైద్య సేవలు అందించాలి

● అనంతసాగర్ హెల్త్ సబ్ సెంటర్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్ అశోక్



కొండాపూర్ ప్రజాజ్యోతి మండలం అనంతసాగర్ గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్‌ను తహసీల్దార్ అశోక్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లో అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. సబ్ సెంటర్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. అనంతరం సబ్ సెంటర్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత సిబ్బంది తహసీల్దార్ అశోక్‌కు వివరాలు అందించారు.


### నూతన టైర్ వర్క్‌షాప్స్ అసోసియేషన్‌ను
# ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు





జహీరాబాద్, ఆగస్టు 12(ప్రజా జ్యోతి న్యూస్) జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామ పరిధిలో గల రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జహీరాబాద్ టైర్ వర్క్‌షాప్స్ అసోసియేషన్‌ను ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ ,హోతి బి గ్రామ సర్పంచ్ మచ్చేందర్, కౌన్సిలర్ లు అబ్దుల్లా, యాకూబ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. టైర్ వర్క్‌షాప్ యజమానులు, కార్మికుల సమస్యలను సమష్టిగా పరిష్క రించుకునేందుకు అసోసియేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. టైర్ వర్క్‌షాప్స్ రంగం అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తా నని ఎమ్మెల్యే మాణిక్ రావు హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు ఐక్యంగా పనిచేస్తూ తమ రంగాన్ని మరింత అభివృద్ధి చేసుకో వాలని ఆకాంక్షించారు.

# అమావాస్య సందర్భంగా వీరభద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు




రాయికోడ్ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని వీరభద్రేశ్వర ఆలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సీఐ హనుమంతుకు ఆలయ నిర్వాహకులు,అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం,అర్చనలు,పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు




వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అమావాస్య సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వీరభద్రేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా కనిపించింది. ఈ సందర్భంగా సీఐ హనుమంతు మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి.

### రేషన్ డీలర్లతో
# తహసీల్దార్ అశోక్ సమావేశం



కొండాపూర్ ప్రజాజ్యోతి తహసీల్దార్ కార్యాలయంలో ఫెయిర్ ప్రైస్ షాప్ (రేషన్ షాప్) డీలర్లతో తహసీల్దార్ అశోక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు నెలల ప్రత్యేక పంపిణీ కార్యక్రమంపై డీలర్లకు పలు సూచనలు చేశారు. మూడు నెలలకు సంబంధించిన ప్రత్యేక రేషన్ సరుకుల పంపిణీని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా చేపట్టాలని సూచించారు. రేషన్ పంపిణీలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రేషన్ షాపుల్లో స్టాక్, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రత్యేక పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ అశోక్ తెలిపారు.

### అంతర పంటల
# సాగుతో అదనపు ఆదాయం

● పొలంబడి కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ అధికారుల అవగాహన

రాయికోడ్ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని కర్చల్ గ్రామంలో రైతులకు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోయాబీన్ కంది అంతర పంటల సాగుపై



రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పి ంచారు. నూనెగింజల పంటలు, అపరాల పంటల ప్రాముఖ్యతతో పాటు వాటి సాగు విధానాలు, అంతర పంటల సాగు ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.పంటల మధ్య అంతర పంటలను సాగు చేయడం ద్వారా నేల సారాన్ని పరిరక్షించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.మెరుగైన దిగుబడుల కోసం రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని,నాణ్యమైన విత్తనాలను వినియోగించడంతో పాటు సమతుల్య ఎరువుల వాడకం,సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సారిక,వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక,ఆత్మ సిబ్బంది రమేష్,గ్రామ సర్పంచ్ శ్రీమతి ఉర్మిళ శ్రీనివాస్ రెడ్డితో పాటు కర్చల్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

### మెదక్ జిల్లా వార్డు మెంబర్ల
## ఫోరం అధ్యక్షుడుగా గాంతి అశోక్



మనోహరాబాద్: ఆగస్టు12 (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా బుధవారం,ఎన్నికైన మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామానికి చెందిన ఆరో వార్డు సభ్యుడు గాంతి అశోక్, పరికిబండ, గౌతోజీగూడెం, పోతారం గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంతి అశోక్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పరికిబండ గ్రామానికి గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌతోజీగూడెం సర్పంచ్ నాగరాజు,ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట.మహేందర్, మంచ.శ్రీరామ్, యెషం. భగవాన్, నిమ్మల.యాదగిరి కర్కాల.సత్యనారాయణ రెడ్డి, నిమ్మల.శ్రీశైలం, బొల్లాబోయిన.నర్సింలు, చింతల.ఆనంద్, గోనెగరి.నవీన్ గౌడ్, గండి.మహేష్, తూముకుంట.శ్రీశైలం, గాంతి. క్రాంతికుమార్, సాలిపేట.నాగరాజు, సురేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

● రాజగోపాల్పేట ఎస్సై వివేక్



నంగునూరు, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):- నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని రాజగోపాల్పేట ఎస్సై వివేక్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాయిపల్లి మధిర గ్రామం భాషాయి గూడెంలో సురక్ష నేత్ర కార్యక్రమంలో బుధవారం రోజు దాత బెజగం రవీంద్ర ప్రసాద్ సహకారంతో ఏర్పాటుచేసిన 7 సీసీ కెమెరాలను గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి, మాజీ ఎంపిటిసి కలకుంట్ల నర్సింలు, బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిటి స్వామి, గ్రామస్తులు గోవింద్ భాస్కర్, కనకయ్య్య, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## చుంచనకోటలో సీసీ కెమెరాల ప్రారంభం



చేర్యాల ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో మంగళవారం సీసీ కెమెరాలను ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్ హాజరై రిబ్బన్ కట్ చేసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి మాట్లాడుతూ... సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలు గణనీయంగా తగ్గుతాయని, గ్రామ ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలలో కెమెరాలను అమర్చడం ద్వారా 24 గంటలు నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన పట్టుకోవడానికి,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను గుర్తించడానికి ఈ ఫుటేజీ ఎంతగానో ఉపయోగపడుతుందని పోలీసు అధికారులు సూచించారు.స్థానిక వ్యాపారులు, ప్రజలు కూడా తమ ఇళ్లు, షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ... ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. కెమెరాల కోసం ఆర్థిక సహాయం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఇప్పుడు తమ గ్రామం సీసీటీవీ నిఘాలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ బానోత్ రమేష్ నాయక్, ఎస్ఐ అపూర్వ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య, వార్డు సభ్యులు మంద వెంకట్ రెడ్డి, వడ్లకొండ వెంకటేశం, శ్రీపతి కమలేష్, శీర్ల శ్రీకాంత్, వీపీఓ రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, కారోబార్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆశా వర్కర్ల గోరింటాకు మహోత్సవం



చేర్యాల,ఆగస్టు12(ప్రజాజ్యోతి): చేర్యాలలో ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో బుధవారం ఆషాఢ మాస గోరింటాకు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్ పర్సన్ మెడిశెట్టి ఉమా, కౌన్సిలర్లు కమలాపురం గీతాంజలి, కొమ్ము రాజేశ్వరి, మహమ్మద్ షరీఫా బేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆషాఢ మాసంలో ప్రతి మహిళ గోరింటాకు పెట్టుకోవాలని, ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు ఆరోగ్యరీత్యా చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆశా వర్కర్లు నిర్వహించిన ఇలాంటి కార్యక్రమాన్ని మహిళా సంఘాలు కూడా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఆశా వర్కర్లు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

● ముత్యంపేట గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ● తొగుట సిఐ లతీఫ్





దౌల్తాబాద్, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 కమ్యూనిటీ సీసీ కెమెరాలను బుధవారం దౌల్తాబాద్ ఎస్సై గంగాధర అరుణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో భద్రతా పరిరక్షణను బలోపేతం చేయడం, చోరీలు, ఇతర అనైతిక చర్యలను అరికట్టడం లక్ష్యంగా కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, భద్రతా వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని, గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు చోటుచేసుకోవని వారు పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా వంద మందితో సమానమన్నారు. ముత్యంపేట గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోడంగి సునీత స్వామి, తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణం.. భక్తి పరిమళం వెదజల్లే మాసం

● పూజలు, వ్రతాలు.. ప్రకృతి పులకింతలతో ప్రత్యేక శోభ

● నేటి నుండి శ్రావణమాసం ప్రారంభం







కొండపాక, ఆగస్టు 12: (ప్రజా జ్యోతి)'- తెలుగు సంస్కృతి, సంప్రదాయాల్లో శ్రావణ మాసానికి విశిష్టమైన స్థానం ఉంది. వర్షాకాలపు పచ్చదనంతో ప్రకృతి కొత్త అందాలను సంతరించుకునే వేళ.. ఆలయాల్లో గంటానాదాలు, వేదమంత్రాల నడుమ భక్తి పరిమళాలు వెదజల్లే మాసమే శ్రావణం. ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యం, కుటుంబ సంప్రదాయాల సమ్మేళనంగా ఈ మాసం ప్రత్యేకతను సంతరించుకుంది. శ్రావణ మాసంలో ప్రతి రోజు పవిత్రమైనదిగానే భావించినప్పటికీ సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. శివుడికి ప్రీతికరమైన సోమవారాల్లో భక్తులు ఉపవాసాలు పాటిస్తూ అభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహిస్తారు. మహిళలు మంగళగౌరి వ్రతాలను ఆచరించి కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు. శుక్రవారాల్లో లక్ష్మీదేవి, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీ. పచ్చని ప్రకృతికి పండుగ శ్రావణం కేవలం పూజలు, వ్రతాలకే పరిమితం కాదు. వర్షాలతో చెరువులు, కుంటలు నిండుతూ.. పొలాలు పచ్చని పైరులతో కళకళలాడే కాలం ఇది. చెట్లు చిగురించి, పూల పరిమళాలతో పల్లె ప్రకృతి పులకిస్తుంది. అందుకే శ్రావణ మాసాన్ని ప్రకృతి పునరుజ్జీవనానికి ప్రతీకగా కూడా చూడవచ్చు. సంప్రదాయాలను నిలిపే మాసంశ్రావణంలో నిర్వహించే వ్రతాలు, నోములు, పూజలు తరతరాలుగా వస్తున్న కుటుంబ సంప్రదాయాలకు వారధిగా నిలుస్తున్నాయి. బంధుమిత్రులు ఒకచోట చేరడం, మహిళలు సామూహికంగా వ్రతాలు నిర్వహించడం, ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సామాజిక ఐక్యత కూడా బలపడుతుంది. భక్తికి ఆచారం.. ప్రకృతికి పచ్చదనం.. కుటుంబానికి సౌభాగ్యం.. సంప్రదాయానికి వారసత్వం – ఈ నాలుగు అంశాల సమ్మేళనమే శ్రావణ మాస ప్రత్యేకత. అందుకే తెలుగు ప్రజల హృదయాల్లో శ్రావణానికి ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుంది.

## సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● చేర్యాల సిఐ బానోత్ రమేష్ నాయక్



చేర్యాల ఆగస్టు 11(ప్రజాజ్యోతి): రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మూఢ నమ్మకాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సిఐ బానోత్ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, పోలీస్ కనువిప్పు,తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో చేర్యాల మండలం కాశేగుడిసెల గ్రామంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణ, మూఢ నమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ రమేష్ నాయక్ మాట్లాడుతూ... మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, బ్యాంక్ అధికారులమని ఫోన్ చేస్తే నమ్మవద్దని, అకౌంట్ డీటెయిల్స్, వ్యక్తిగత వివరాలు గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. యువత బెట్టింగ్‌లకు పాల్పడి, ఆన్‌లైన్ గేమ్స్ ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. చేర్యాల ఎస్ఐ అపూర్వ రెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రులు పిల్లలకు బాధ్యత నేర్పించాలని, ప్రజలు మూఢనమ్మకాలను వీడాలని, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఏదైనా సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 112కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కనువిప్పు బృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, అశోక్ మరియు తెలంగాణ సాంస్కృతిక సారధి టీమ్ లీడర్ శ్యామ్, కవి గాయకులు పిన్నంటి రత్నం, సనువాల కనకయ్య, డాక్టరేట్ పన్నీరు శ్రీనివాస్, గెంటే హరిప్రసాద్, ఎల్ల సిద్దులు, బండారు నరసింలు, చెదిరి పద్మ, సల్ల మమత తదితర కళాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు సిద్దిపేట బిడ్డ

● ఉదయ్‌కు సిద్దిపేటలో ఘన సత్కారం









సిద్ధిపేట, ఆగస్టు 12 ,(ప్రజాజ్యోతి): పల్లెటూరిలో పుట్టిన ఒక వ్యక్తి తన ప్రతిభను నమ్ముకుని ప్రపంచ స్థాయికి ఎదగవచ్చని ఉదయ్ నాగరాజు నిరూపించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేటకు చెందిన ఉదయ్ నాగరాజు బ్రిటన్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన సందర్భంగా సిద్దిపేటలో ఘన పౌర సన్మానం నిర్వహించారు. విపంచి కళానిలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొని ఉదయ్ నాగరాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే బ్రిటన్ చట్టసభలో కీలక బాధ్యతలు చేపట్టే స్థాయికి చేరుకోవడం సాధారణ విషయం కాదని, దీని వెనుక ఉదయ్ నాగరాజు కృషి, పట్టుదల, నిబద్ధత ఉన్నాయన్నారు. ఉదయ్ నాగరాజుతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని హరీశ్ రావు తెలిపారు. సుమారు 25 ఏళ్లుగా ఆయనతో పరిచయం ఉందని, వ్యక్తిగతంగా ఎన్నో సందర్భాల్లో కలిసిన విషయాలను గుర్తుచేసుకున్నారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా సాధారణంగా, వినయంగా ఉండటం ఉదయ్ నాగరాజు ప్రత్యేకత అని అన్నారు. లండన్‌లో నివసిస్తున్నప్పటికీ కుటుంబంతో కలిసి భారతీయ సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయమన్నారు.

### కొమురవెల్లి మండల వార్డు
## మెంబర్ల ఫోరం అధ్యక్షుడుగా మొగుళ్ల ప్రశాంత్



కొమురవెల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):- కొమురవెల్లి మండల వార్డు మెంబర్ల ఫోరం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి ఆదేశాల మేరకు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్క అనిల్ నేతృత్వంలో కొమురవెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కమిటీ ఎన్నిక జరిగింది. అయినాపూర్ గ్రామం 6వ వార్డు మెంబర్ మొగుళ్ల ప్రశాంత్ను కొమురవెల్లి మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మొగుళ్ల ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వార్డు మెంబర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. వార్డు మెంబర్లకు ఆరోగ్య భద్రత, గుర్తింపు కార్డులు, గౌరవ వేతనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వార్డు మెంబర్ల హక్కులు, ఆత్మగౌరవం కోసం పార్టీలకు అతీతంగా పనిచేస్తానని తెలిపారు. నూతన కమిటీగౌరవ అధ్యక్షురాలు: పిన్నింటి రేఖ, గొల్లపల్లి రాజమణి ఉపాధ్యక్షులు: ముత్యం స్వప్న, ములుగు చంద్రమౌళిప్రధాన కార్యదర్శులు: చింతల పరశు రాములు, చెక్కలి అంజలి, చుంచు శ్రీనివాస్, బ్రాహ్మడ్లపల్లి బాబు కార్యదర్శులు: ఎక్కాల దేవి మహేష్, మాట్ల మురళి, ఐలయ్య నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు వార్డు మెంబర్లు అభినందనలు తెలిపారు.

### సీతారాం ఏచూరి
## అడుగుజాడల్లో నడవాలి

● ఘనంగా ఏచూరి సీతారాం జయంతి వేడుకలు

● ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి సీతారాం

● సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపల్లి భాస్కర్




దుబ్బాక ప్రతినిధి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) సీపీఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి, అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతి సందర్భంగా దుబ్బాక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడని అన్నారు. మార్క్సిజం--లెనినిజం సిద్ధాంతాలపై అచంచల విశ్వాసంతో, కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం సీతారాం ఏచూరి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో మతతత్వ శక్తులు బలపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సీతారాం ఏచూరి చూపిన మార్గంలో ప్రజలను ఐక్యం చేసి, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బత్తుల రాజు, వీణ సాజిద్, వీణ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

### చేర్యాలలో ఘనంగా
## హర్ ఘర్ తిరంగా ర్యాలీ



చేర్యాల ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు చేర్యాలలో బుధవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. చేర్యాల బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బల్ల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేసి మన దేశ ఐక్యమత్యాన్ని ప్రపంచానికి చాటాలని అన్నారు. త్రివర్ణ పతాకాన్ని చేతబట్టిన ప్రతి క్షణం స్వాతంత్ర సమరయోధులు, వీర జవాన్ల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ధైర్యం, అంకితభావం వల్లనే నేడు భారత్ ప్రపంచంలో గర్వించే స్థాయికి ఎదిగిందని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ నూతన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని, నేడు ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి వికసిత్ భారత్ లక్ష్యంగా పురోగమిస్తోందని తెలిపారు. త్రివర్ణ పతాకాన్ని గర్వంతో, గౌరవంతో చేతబట్టడమే కాకుండా దాని స్ఫూర్తిని హృదయాల్లో నిలుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్రా మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, మన్నె సత్యవర్ధన్, ముచ్చంతల సిద్ధారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బయ్యారపు యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి మనీష్, కొట్టే చంద్రమౌళి, బీజేవైఎం నాయకులు మనోజ్ కుమార్, ప్రవీణ్, సాయి తదితరులు, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యసన విముక్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**షాద్‌నగర్, ఆగస్టు 12(ప్రజాజ్యోతి):** వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పిలుపునిచ్చారు. నశా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా బ్రహ్మకుమారీస్ సంస్థ చేపట్టిన "10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం" పోస్టర్‌ను బుధవారం షాద్‌నగర్‌లోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బసవేశ్వర్ బ్రహ్మకుమారీస్ ప్రతినిధులతో కలిసి వ్యసనాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ మద్యం, మాదకద్రవ్యాలు, పొగాకు వంటి వ్యసనాలు వ్యక్తిగత ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

వ్యసన రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ బీకే శోభా, లక్ష్మీ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మదన్‌మోహన్ రెడ్డి, సత్యనారాయణ, యువసత్తా యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శివ నాగయ్య, చంద్ర మోహన్, రమేష్ అగర్వాల్, రామకృష్ణ రెడ్డి, యాదవ చారి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగూడలో ఐమాక్స్ లైట్లతో కొత్త వెలుగు

- మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- సొంత నిధులతో తాళ్లగూడలో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు







**కొత్తూరు ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** తాళ్లగూడలో ఐమాక్స్ లైట్లతో కొత్త వెలుగులు వచ్చాయని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. నందిగామ మండలంలోని తాళ్లగూడ గ్రామంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి విధులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే రైతులు,కార్మికులు, వ్యాపారులు అత్యవసర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలకు కూడా ఈ లైటింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు. ఐమాక్స్ లైట్స్ కేవలం విద్యుత్ దీపాలు మాత్రమే కాకుండా.. రాత్రి వేళల్లో ప్రజలకు భద్రతకు ప్రతికగా నిలుస్తాయని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గూడ సర్పంచ్ గోవింద్ గౌడ్, మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి, మల్లాపూర్ తాండ సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్, మాజీ సర్పంచులు కాట్నా రాజు,రవి నాయక్, ఉపసర్పంచ్ లక్ష్మయ్య, రాములు గౌడ్,వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్,శ్రీశైలం, పవన్,అనూష విక్రాంత్, పరిచారి,నాగేష్ రాణి,బి సత్తయ్య,ఏ యాదయ్య, రాజేందర్,మల్లేష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,యాదయ్య,నరసింహ, రవి,కుమార్,ప్రవీణ్,శ్రీకాంత్, వెంకటేష్ గౌడ్,జయేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి పాపిరెడ్డి, రాజేష్,చిర్ర రాజు,లింగం గౌడ్, రాజు గౌడ్,బోకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ సిఎంసి మియాపూర్ వార్డులో ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ మున్సిపల్ కమిషనర్ సృజన






**శేరిలింగంపల్లి, ఆగస్టు12 (ప్రజాజ్యోతి) :** ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమంలో భాగంగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఈ రోజు డీకే ఎన్‌క్లేవ్, వార్డు నం. 240, మియాపూర్ సర్కిల్-48, శేరిలింగంపల్లి జోన్ లో విస్తృత ప్రజా పరస్పర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పౌరులతో నేరుగా సంభాషించి, స్థానిక పౌర సమస్యలను అర్థం చేసుకుని, ప్రజా ఫిర్యాదులను సమయానుకూలంగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్, ఇంజినీరింగ్,శానిటేషన్, టౌన్ ప్లానింగ్,యుబిడి ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అలాగే పలు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో ఆర్ డబ్ల్యూ ఏ ప్రతినిధులు, నివాసితులు రహదారి మరమ్మతులు, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ మరియు వర్షపు నీటి పనులు,కాలువల డీసిల్టింగ్, నీటి నిల్వ సమస్యలు,వీధి దీపాల ఏర్పాటు, రహదారి విస్తరణ, ట్రాఫిక్ భద్రతా చర్యలు, ఆక్రమణల తొలగింపు,దోమల నియంత్రణ, పార్కుల అభివృద్ధి, భూగర్భ జలాల పునరుద్ధరణ,శానిటేషన్,ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి వివిధ పౌర సమస్యలను ప్రస్తావించారు. కమిషనర్ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విని,సంబంధిత శాఖలకు ప్రతి సమస్యను ప్రాధాన్యతగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్ణీత సమయపట్టికలను పాటిస్తూ,శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచి,అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమం పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా అంచనా వేయడం,పౌర సేవలను సమర్థవంతంగా అందించడం ద్వారా ప్రజా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని కమిషనర్ పునరుద్ఘాటించారు. కార్యక్రమం ముగింపులో అందిన అన్ని ఫిర్యాదులను సమగ్రంగా పర్యవేక్షించి, తగిన చర్యలు తీసుకుంటామని, మియాపూర్ వార్డులో పౌర సదుపాయాలను మెరుగుపరచి జీవన ప్రమాణాలను పెంపొందిస్తామని హామీ ఇచ్చారు.

# తాండూర్‌లో 52 కేజీల గంజాయి లభ్యం

- ఒడిశా ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ - రూ3 లక్షల 20వేల విలువ ఉంటుందని వెల్లడి
- ముగ్గురి నుండి రెండు సెల్ఫోన్ల స్వాధీనం - విలేకర్ల సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి







**తాండూరు ఆగస్టు 12 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ రైల్వే స్టేషన్ వద్ద 52 కేజీల 800 గ్రాముల ఎండు గంజాయిని తాండూరు ఎక్సైజ్ శాఖ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపోర్స్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా తాండూర్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో స్థానిక ఎక్సైజ్ శాఖ సిఐ రాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఏ.కె. మహంతి, డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్ శాఖ డి సి రఘు రాం ల ఆదేశాల మేరకు, ఉమ్మడి రంగారెడ్డి ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పి,ఈ జ్యోతి కిరణ్, సూచనల మేరకు తాండూర్ రైల్వే స్టేషన్ వద్ద గల ద్విచక్ర వాహనాల పార్కింగ్ వద్ద తనిఖీలు చేస్తుండగాఅక్కడ ముగ్గురు వ్యక్తుల వద్ద ఉన్న ట్రావెల్స్ బ్యాగులు, ఇతర సామగ్రిని వదిలిపెట్టి తప్పించుకునే ప్రయత్నంలో ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అట్టి వ్యక్తుల వద్ద ఉన్న బ్యాగులను పరిశీలించగా అందులో 52 కిలోల 800 గ్రాముల ఎండు గంజాయి లభించినట్లు చెప్పారు. గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను విచారించగా గంజాయిని ఇతర వ్యక్తులకు ఇవ్వడం కోసం పదివేల రూపాయల ఒప్పందం ప్రకారం తీసుకువచ్చినట్లు చెప్పారు.

**నిందితుల వివరాల ప్రకారం :** మధు ప్రధాన్,శిబా నహక్,నీలు మండల్ అనే వ్యక్తులు ఒడిశా రాష్ట్రం నుండి ట్రైన్ లో తీసుకొచ్చినట్లు చెప్పారు.

వీరి వద్ద నుంచి మొత్తం 4 బస్తాలో తీసుకు వచ్చిన గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇట్టి గంజాయి బరువు వివరాలు ఇలా ఉన్నాయన్నారు.

మొత్తం ప్యాకెట్లు రూపంలో 52 కిలోల 800 గ్రాముల గంజాయి ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ ఒక్క కిలోకు సుమారు రూ. 25 వేల చొప్పున లెక్కించగా:

52.8 కిలోలకు గాను రూ. 13లక్షల ,20 వేల రూపాయల విలువైన గంజాయి ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న అనంతరం నిందితులను రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న గంజాయి అక్రమ రవాణాలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే విషయంపై కూడా విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఎవరైనా అనుమానితంగా అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించిన కూడ ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫోన్ నంబర్ 871658754 కు తగిన సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ సిఐ సుభాష్ చంద్ర రావు,ఎక్సైజ్ శాఖ ఎస్సైలు రవి కుమార్ , నిజముద్దీన్, ప్రేమ్ కుమార్ రెడ్డి, మంజుల, నేహా కామ్లె, ఇతర సిబ్బంది ఉన్నారు.

# పుస్తకమే ప్రగతికి బాట.. పఠనమే విజ్ఞానానికి వేదిక!






- విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించడమే లక్ష్యంగా కేజీఆర్ఐటీఎంలో గ్రంథాలయ దినోత్సవం

**రాంపల్లి, ఆగస్టు 12 ప్రజాజ్యోతి :** విద్యార్థుల్లో పుస్తక పఠన అలవాటును పెంపొందించి, విజ్ఞానాన్ని విస్తరించడంతో పాటు స్వయంకృషి, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాంపల్లిలోని కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఫార్మసీ విభాగంలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొనేలా పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా పుస్తక ప్రదర్శన, పఠన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పుస్తకాలపై ఆసక్తిని పెంపొందించే ప్రయత్నం చేశారు. వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచి, విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న పుస్తకాలను పరిశీలించేలా ప్రోత్సహించారు. పుస్తక పఠనంతో విజ్ఞానం.. ఆలోచనతో వ్యక్తిత్వ వికాసం ఈ సందర్భంగా విద్యార్థులు కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించి, పుస్తకాల ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవడం, అధ్యయన పరిధిని విస్తరించుకోవడం వంటి అంశాలపై అవగాహన పొందారు. పాఠ్యపుస్తకాలతో పాటు సాధారణ విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, శాస్త్ర సాంకేతిక అంశాలు, సాహిత్యం తదితర రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థులలో విస్తృత దృక్పథం ఏర్పడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

గ్రంథాలయం కేవలం పుస్తకాలను భద్రపరిచే ప్రదేశం కాదని, విద్యార్థుల ఆలోచనా శక్తిని పదును పెట్టే విజ్ఞాన కేంద్రం అని ఈ కార్యక్రమం ద్వారా సందేశం ఇచ్చారు. రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని పఠనానికి కేటాయించడం ద్వారా ఏకాగ్రత, భాషా నైపుణ్యం, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత పెరుగుతాయని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు--సిబ్బందిని భాగస్వాములను చేసిన గ్రంథపాలకురాలు కార్యక్రమ నిర్వహణలో గ్రంథపాలకురాలు ఆర్. అంజలి చురుకైన పాత్ర పోషించారు. విద్యార్థులు, అధ్యాపక సిబ్బందిని కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ పుస్తక పఠనం ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల్లో పఠన అలవాటును నిరంతర ప్రక్రియగా మార్చేందుకు గ్రంథాలయాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు కూడా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పుస్తక ప్రదర్శనను సందర్శించారు. తమకు నచ్చిన పుస్తకాలను పరిశీలిస్తూ పఠనంపై ఆసక్తిని వ్యక్తం చేశారు. అధ్యాపక సిబ్బంది కూడా విద్యార్థులను పాఠ్యాంశాలకు మించి పుస్తకాలను చదివేలా ప్రోత్సహించారు. "రోజుకు కొన్ని పేజీలు చదవడం.. భవిష్యత్తుకు ఎన్నో ఆలోచనలు అందిస్తుంది. పుస్తకంతో స్నేహం చేసే విద్యార్థి జీవితాంతం విజ్ఞానాన్ని సంపాదించగలడు" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచడంతో పాటు, గ్రంథాలయాన్ని విద్యాభ్యాసంలో అంతర్భాగంగా వినియోగించుకోవాలనే అవగాహనను కల్పించింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**646 ఇళ్ల పనులు వెంటనే ప్రారంభించాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**షాద్‌నగర్, ఆగస్టు 12(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై బుధవారం సమీక్ష నిర్వహించారు. మొదటి దశలో నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇళ్లలో 948 ఇళ్లు పూర్తికాగా, 1,866 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, మరో 646 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని అధికారులు వివరించారు. గ్రామాల వారీగా 646 ఇళ్లపై సమీక్షించిన ఎమ్మెల్యే.. నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా 3,500 ఇళ్లు సరిపోవని, మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని శంకర్ తెలిపారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓలను ఆదేశించారు.

ఇళ్ల నిర్మాణం ప్రారంభించే సమయంలో పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ ఏఈలు లబ్ధిదారులకు ముందస్తుగా మార్కౌట్ ఇచ్చి, ప్రభుత్వ నిబంధనలను స్పష్టంగా వివరించాలని సూచించారు. నిబంధనలకు మించి విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించి, అనంతరం బిల్లులు మంజూరు కాక కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలన్నారు.

పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరలో మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.సి. నాయక్, డిప్యూటీ ఈఈ సురేష్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఏఈలు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా ఘనంగా అన్నదానం





**బోయిన్‌పల్లి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :** అమావాస్యను పురస్కరించుకుని న్యూబోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల వద్ద బుధవారం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని అన్నారు. అమావాస్య రోజున అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, భక్తి భావంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియ, ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహ, శ్రీకాంత్, రామారావు, కృష్ణ, మారుతీ గౌడ్, కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు క్రాంతి, విట్టల్ రావు, సాయి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు ఆరవ వార్డు మహాత్మానగర్‌లోని మహంకాళి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జంపన ప్రతాప్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. పూజల అనంతరం జంపన ప్రతాప్‌ను సత్కరించి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## అమెరికా నుంచి తిరిగొచ్చిన పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్‌కు ఘన స్వాగతం

- శంషాబాద్ విమానాశ్రయంలో ఎమ్మెల్యే టీఆర్ఆర్ కు సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్



**పరిగి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డికి శంషాబాద్ ఎయిర్ పోర్టులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్‌తో పాటు భారీ సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే టీఆర్ఆర్‌ను ఆత్మీయంగా స్వాగతిస్తూ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, కౌన్సిలర్లు ఆరిఫ్ పటేల్, హబీబునిస అయూబ్, బాదం అఖిల శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, అక్బర్ హుస్సేన్, ఫిరంగి వెంకట్రాం రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు మురుగు కాలువల శుభ్రతకు చర్యలు





**పరిగి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఇటీవల కురిసిన వర్షాల వల్ల బురదమయంగా మారిన రోడ్లను మున్సిపల్ కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ బుధవారం మున్సిపల్ సిబ్బంది సహకారంతో కంకర మట్టిని వేయించి వాహనదారులు, ప్రజల రాకపోకలకు అనుకూలంగా చేయించారు. అలాగే వార్డులోని పలు కాలనీలలో వర్షాల కారణంగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగింప చేయించి, మురుగునీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది, డిసీఎంఎస్ సంతు తదితరులు పాల్గొన్నారు.


## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

- పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి
- కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డి సన్మానించిన పెంజర్ల ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు




**కొత్తూరు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :** శాంతి భద్రతల పరిరక్షణతో పాటు బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూడాలని పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు. కొత్తూరు పోలీస్ స్టేషన్లో నూతన సీఐ నాగార్జున రెడ్డిని,పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి,వార్డ్ సభ్యులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్య శిలారెడ్డి,వార్డు సభ్యులు దేశాల జైపాల్, మైబుజ్జి,రాముట్ల రాములు, వేదంతా చారి,కావాలి శేఖర్,అర్బస్,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూలో గంజాయి విక్రయం మాజీ విద్యార్థి అరెస్టు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సీయూ) క్యాంపస్‌లో గంజాయి విక్రయిస్తున్న మాజీ విద్యార్థిని గచ్చిబౌలి పోలీసులు, సైబరాబాద్ ఈగల్ టీమ్ సంయుక్తంగా అరెస్టు చేశారు. నిందితుడు భిస్వజిత్ కలితా ఏ బిస్వా (28)గా గుర్తించారు. అతడి వద్ద నుంచి ఐదు గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల హెచ్‌సీయూ మెన్స్-ఎల్ హాస్టల్‌లో గంజాయి సేవిస్తున్న విద్యార్థులపై పోలీసులు తనిఖీలు నిర్వహించగా,ఓ విద్యార్థి భిస్వజిత్ వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల 11న క్యాంపస్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు గతంలో హెచ్‌సీయూలో చదువుకున్నాడని, ప్రస్తుతం గోపన్‌పల్లిలో ఉంటూ యాక్టర్ ట్రైనర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎన్‌డీపీఎస్ చట్టం కేసులో అతడు పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించి,గంజాయి సరఫరా వెనుక ఉన్న వ్యక్తులపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## చేయూత పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

కొడిమ్యాల,ఆగస్ట్ 12,(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకానికి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు.ఈ నెల 11 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు బుధవారం వెల్లడించారు. అర్హులైన వారు తమ గ్రామపంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.




వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులతో పాటు కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ చికిత్స పొందుతున్న వారు,తలసేమియా,సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా వర్గాలకు సంబంధించిన అర్హతలు, ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుతో జత చేయాలని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించబోమని స్పష్టం చేశారు. అర్హులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## రహదారి భద్రతకు చర్యలు చేపట్టాలని కోరిన సర్పంచ్

### రూ.14 లక్షలు మంజూరు చేసిన కలెక్టర్‌కు గ్రామ ప్రజల కృతజ్ఞతలు

ముస్తాబాద్, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండల్ తెర్లుమద్ది గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం బైతి దుర్గమ్మ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని ప్రధాన సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా తెర్లుమద్ది ఎక్స్‌రోడ్డు నుంచి ఇబ్రహీంపూర్ వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారిపై ప్రమాదకరమైన మలుపులు ఎక్కువగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.




రహదారిపై వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదకర మలుపుల వద్ద వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని సర్పంచ్ కోరారు. ముఖ్యంగా అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు సేఫ్టీ బోర్డులు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ బైతి దుర్గమ్మ విజ్ఞప్తికి స్పందించిన కలెక్టర్ రహదారి భద్రతా చర్యల కోసం దాదాపు రూ.14 లక్షలు మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేయడం ద్వారా ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు మార్గం సుగమమైందని తెలిపారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు, సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులకు గ్రామ ప్రజల తరఫున, గ్రామ పంచాయతీ పాలకవర్గం తరఫున సర్పంచ్ బైతి దుర్గమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధులతో రహదారి భద్రతా చర్యలను త్వరితగతిన చేపట్టి ప్రమాదకర ప్రాంతాలను సురక్షితంగా మార్చాలని ఆమె కోరారు. భద్రతా చర్యలు పూర్తయితే వాహనదారులు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో పాటు ప్రమాదాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## ముస్తాబాద్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ముస్తాబాద్, ఆగస్టు 12: ( ప్రజా జ్యోతి ): భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో మంగళగడ్డ హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ముస్తాబాద్ ప్రధాన రహదారి మీదుగా కొనసాగింది.

జాతీయ జెండాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. సుమారు 100 మందితో నిర్వహించిన ఈ ర్యాలీలో దేశభక్తి నినాదాలు మార్మోగాయి. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా పట్ల ప్రతి ఒక్కరూ గౌరవభావంతో ఉండాలని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి, బుచ్చెల్లి మహేశ్వరి, సర్పంచులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, నక్కాదాసరి రవీందర్, మెంగని శ్రీనివాస్, ఉప సర్పంచులు కోలా కృష్ణ, నక్కల రాజు, దగ్గు నవీన్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే తిరుపతి, ప్రశాంత్, మల్లేశం, జనార్దన్, శ్రీనివాస్ రావు, రమేష్ రెడ్డి, నరేష్, వరి వెంకటేష్, చిగురు వెంకన్న, కార్తీక్ రెడ్డి, రామ్ గోపాల్, కరెడ్ల మల్లారెడ్డి, వేణుగోపాల్, సునంద, ప్రశాంత్ రెడ్డి, మహేష్, దీటి సత్తయ్య, వినయ్, అనిల్, శ్రావణ్, బాలరాజు, ఒరగంటి సత్యం, ప్రభాకర్ రెడ్డి, కాసరపు రవి, పీరల విజయ్, కామెతికారి పద్మ, చిత్రం మహేష్, విజయ్, చంద్రశేఖర్, సామాజిక మాధ్యమాల సమన్వయకర్త రమేష్, సహ సమన్వయకర్త ధను, రాకేష్, శ్యామ్, నర్సింహులు, వెంకటేష్, పాశం, హరీష్, యాదగిరి, అంజిరెడ్డి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలి..

కరీంనగర్ బ్యూరో , ఆగస్టు 12 (ప్రజాజ్యోతి ) 2025–26 వానకాలం, రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా రైస్ మిల్లర్లను ఆదేశించారు. సీఎంఆర్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, సంబంధిత గోదాముల్లో భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి నర్సింగరావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్‌తో కలిసి రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీ ఎఫ్ సిఐ గోదాంల ఖాళీ చేసే అంశంపై సమీక్ష నిర్వహించారు. రబీ సీజన్‌కు సంబంధించి మిల్లులకు కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు పూర్తయిన సీఎంఆర్ డెలివరీ, మిగిలిన పరిమాణం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తికానిచోట సీఎంఆర్ ప్రక్రియను వేగవంతం



చేయాలని త్వరగా ముగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్‌సీఐ గోదాములకు సీఎంఆర్ బియ్యాన్ని తరలించే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైల్వే వ్యాగన్లు అందుబాటులోకి వచ్చిన వెంటనే రైస్ బ్యాగులను తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదాముల్లో సీఎంఆర్ బియ్యాన్ని భద్రపరిచే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు రైస్ మిల్లర్లు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టులను తొలగించాలి వినోద్‌కుమార్, గంగుల

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): ఈ నెల 18న హైదరాబాద్‌లో జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ)




18వ సమావేశ ఎజెండా నుంచి తెలంగాణకు చెందిన ప్రాజెక్టులను వెంటనే తొలగించాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని గంగుల నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనే నీళ్ల కోసం జరిగిన పోరాటమని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని చట్టబద్ధమైన అనుమతులతోనే ప్రాజెక్టులను నిర్మించినట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణలోని ఏడు ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి ఎజెండా పంపడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ వైఖరిని ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మంజూరైన అనుమతులను రద్దు చేయాలని కోరడం, ఆ అంశాన్ని జీఆర్ఎంబీ ఎజెండాలో చేర్చడం సరికాదన్నారు. తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఈ అంశంపై పార్లమెంట్‌లో ఎందుకు ప్రశ్నించడం లేదని వారు నిలదీశారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశంపై ఎంపీలు మౌనం వహించడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ ఎంపీలందరూ వెంటనే ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి, జీఆర్ఎంబీ ఎజెండా నుంచి ప్రాజెక్టుల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేస్తే తెలంగాణలో తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. ఈ నెల 18లోగా తెలంగాణ ప్రాజెక్టులను జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తొలగించాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

మేడిపల్లి ఆగస్టు 12 ప్రజా జ్యోతి రానున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని, జాతి ఐక్యతను, దేశ





గౌరవాన్ని పెంపొందించాలన్నారు. దేశ ప్రయోజనాల కోసం బీజేపీ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోస్కి మధు, దొంగ రాజు, సర్పంచులు తొగరి రాజమణి-లక్ష్మీపతి, తోపారపు శ్రావణి-రవికుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాచర్ల హనుమాన్లు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మేదరి శ్యామ్, యువ మోర్చా అధ్యక్షులు దాసరి రఘు, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ

కార్యక్రమంలో మేడిపల్లి గ్రామానికి చెందిన భారత సైన్యంలో సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన మెట్టు ప్రకాష్ ను నాయకులు ఘనంగా సన్మానించారు. పూలమాల వేసి శాలువాతో సత్కరించి ఆయన సైనిక సేవలను అభినందించారు.

## మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహించాలి

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును వినియోగంలోకి తీసుకొని, మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలిక ప్రాతిపదికన అక్కడ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. కళాశాల భవనం, తరగతి గదులు, ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును పరిశీలించారు. మల్లేపల్లి డిగ్రీ కళాశాలకు దూరం ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు కళాశాలకు హాజరు కావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా మహిళా విద్యార్థులు రాకపోకల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిన విషయాన్ని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలికంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఖాళీగా ఉన్న మొదటి అంతస్తులో నిర్వహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తరగతుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను సమన్వయంతో కల్పించాలని



అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, అధికారులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

గంభీరావుపేట, ఆగస్టు 12:( ప్రజా జ్యోతి) హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు కోటి రమేష్, మరియు బిజెపి నాయకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి కేజీ టు పీజీ నుండి తెలంగాణ స్తూపం వరకు బిజెపి నాయకులతో కలిసి జాతీయ జెండాలను చేత పట్టుకొని ర్యాలీగా వెళ్లారు. అనంతరం జనగణమన ఆలపించారు. ఈ






సందర్భంగా బిజెపి మండలాధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ, జాతీయ జెండా దేశ సార్వభౌమత్వం, ఐక్యత, త్యాగాలకు ప్రతీక అని అన్నారు. యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవసాని కృష్ణ, కోటయ్య గారి రాజేందర్ రెడ్డి, పొన్నాల పల్లె సర్పంచ్ మహేష్, డాక్టర్ సత్యనారాయణ, కొక్కు దేవేందర్ యాదవ్, ,శ్రావణ్ యాదవ్, దేవేందర్ యాదవ్, ఎల్లం, ఎలేందర్, ఎక్కలి దేవి చంద్రం యాదవ్, సర్వోత్తమ్, బంగ్లా శ్రీధర్ గౌడ్, నర్సింలు, రమేష్, గుర్రం నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు తో పటు పలువురు బిజెపి నాయకులు డిగ్రీ, మరియు జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నాలలో హర్ ఘర్ జల్

### - తాగునీటి సరఫరాపై క్షేత్రస్థాయి పరిశీలన

మంథని, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): మంథని మండలం కన్నాల గ్రామంలో సర్పంచ్ గుడిసె



గట్టయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ కీర్తన బుధవారం హర్ ఘర్ జల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థ, పైప్‌లైన్ నిర్వహణ, నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు. వివిధ వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఏఈ కీర్తన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి, చంద్రు పద్మ, కావాటి రజిత, గ్రామ కార్యదర్శి కేశెట్టి మధుకర్, సైట్ ఇంజనీర్ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహనకు సెల్ఫ్ అసెస్‌మెంట్ యాప్

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 12 ప్రజా జ్యోతి: హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అపోహలు, సందిగ్ధతలను తొలగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సెల్ఫ్ అసెస్‌మెంట్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర తెలిపారు.




ఈ యాప్‌ను ఉపయోగించుకోవడం ద్వారా హెచ్‌ఐవీకి సంబంధించిన వివరాలను స్వయంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. హెచ్‌ఐవీ ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ విభాగం వైద్య సిబ్బంది ద్వారా అవసరమైన సురక్షిత వైద్య సేవలు, సలహాలు అందిస్తారని తెలిపారు.

హెచ్‌ఐవీతో జీవిస్తున్న వారికి సరైన వైద్య సేవలు అందితే జీవన ప్రమాణాల్లో ఎలాంటి ప్రతికూల మార్పు ఉండదని డాక్టర్ పవిత్ర స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వచ్ఛందంగా సెల్ఫ్ అసెస్‌మెంట్ యాప్‌ను వినియోగించుకుని హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పొందాలని ఆమె కోరారు.

ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ సూచించారు.

## ముత్తారం గ్రామంలో టీడీపీ పార్టీకి పూర్వ వైభవం రాబోతుందా?

- రాబోతుందంటున్న టిడిపి నాయకులు
- పార్టీ బలోపేతానికి పునాదులు వేస్తాం
- ప్రతి కార్యకర్తను తట్టి లేపుతాం
- త్వరలో టిడిపి దిమ్మలకు శంకుస్థాపన
- వచ్చే ఎన్నికల్లో పోటీకి సై అంటున్న టిడిపి పార్టీ
- కలిసి వచ్చే పార్టీలతో పొత్తుకు సై



**ముదిగొండ ఆగస్టు 12(ప్రజా జ్యోతి)** ముదిగొండ మండలం ముత్తారం గ్రామ పరిధిలో టిడిపి పార్టీ కి పూర్వ వైభవం రాబోతుందని టిడిపి పార్టీ నాయకులు అంటున్నారు. గతంలో ఈ గ్రామ పంచాయతీ పరిధిలో టిడిపి, సిపిఎం పార్టీ పొత్తులతో సర్పంచి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కానీ కాలక్రమేనా టిఆర్ఎస్ పార్టీ రావడంతో టిఆర్ఎస్ పార్టీ మొత్తం టిడిపి క్యాడర్ ఉండడం వల్ల నాయకులు టిఆర్ఎస్ లో ఉండవలసి వచ్చింది. కానీ ఇప్పుడు కథ మారింది మేము ఏ పార్టీలోకి వెళ్ళిపోలేదు మా కేడర్ అలానే ఉంది అంటున్నారు. నడిపించే నాయకుడు ఉంటే తమ వెంట నడవడానికి మేము సిద్ధం అంటున్న పార్టీ శ్రేణులు. పార్టీ నిర్మాణం త్వరలో చేపట్టి ప్రతి కార్యకర్తను కలిసి పార్టీ బలోపేతానికి బాటలు వేస్తామని నాయకులు చెప్తున్నారు. గ్రామంలో టిడిపి జెండా మరోసారి ఎగరటానికి అహర్నిశలు కృషి చేస్తామని అంటున్నారు.

## ముదిగొండ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత పక్వాడా ప్రాగ్రాం




**ముదిగొండ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** ఖమ్మం మేరా యువ భరత్ మరియు ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో డి వై ఒ ఏం రాంబాబు ఆదేశాల మేరకు అకౌంట్స్ అధికారి కే. భానుచందర్ సహకారం తో స్వచ్ఛత పక్వాడా ప్రాగ్రాం లో భాగంగా ముదిగొండ ప్రభుత్వం జూనియర్ కళాశాల లో పరిసరలో స్వచ్ఛత కార్యక్రమం మరియు ర్యాలీ చేసి యువతీ యువకులకు వ్యాచారచన పోటీలో నిర్వహించి గెలుపొందిన యువకులు బహుమతులు అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ జి .హరిత, కళాశాల ప్రిన్సిపల్ మల్లిక, మై భారత్ వాలంటీర్ గుడిమల్లం మాధురి, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- వెలుగుమట్ల లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం
- వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు
- నిర్దిష్ట గడువులోగా పనులు జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలి
- వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు,నిర్మాణ దశల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఇండ్లు ఇండ్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా పునాదుల నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు,తుదిదశ పనుల పురోగతిని పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా సహకరించాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచంద్ర, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలి

**ముదిగొండ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి)** వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తూ రైతులు అధిక దిగుబడులు సాధించాలని అశ్వారావుపేట వ్యవసాయ కళశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ సూచించారు. ముదిగొండ మండలం మేడేపల్లి, వెంకటాపురం, ముదిగొండ గ్రామపంచాయతీ, జిల్లా పర్షత్ ఉన్నత పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సును నిర్వహించారు. విద్యార్థులు రైతులకు వివిధ చిత్రపటాలు,వెన్ డయాగ్రామ్‌ల ద్వారా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో విద్యార్థులు వివిధ పంటల పై పరిశోధనలు చేశారు. రైతులు తక్కువ పెట్టుబడి, నీటిని వినియోగిస్తూ ఎక్కువ దిగుబడులు ఎలా సాధించాలో అవగాహన కల్పించారు. పంటల మార్పిడి, క్రిమి సంహారక, రసాయన ఎరువుల వాడకంలో మోతాదులు, పంటల కాలంలో వచ్చే చీడపీడలు వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గ్రామల స్వరూపం, సామాజిక వనరుల గురించి చిత్రపటాలు వేసి రైతులకు ప్రదర్శించారు. సేంద్రియ ఎరువుల వాడడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఉత్తమ యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించి వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కట్టకూరు ఉపేందర్, చెరుకుపల్లి జగన్నాధం,కందుల బాల్చందర్ అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్, శాస్త్రవేత్తలు నాగంజలి,కీర్తి, పావని. కళాశాల విద్యార్థులు కీర్తి, శృతి,వర్షతా, అనూష, రక్షిత,సాత్విక పాల్గొన్నారు.



## చేతి వృత్తులను బలోపేతం కోసమే విశ్వకర్మ

◆ యోజన చేతివృత్తిదారులు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యం ◆ బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రజాజ్యోతి:** చేతి వృత్తులను బలోపేతం కోసమే కేంద్రం విశ్వకర్మ యోజన పథకం ను ప్రవేశపెట్టినట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో బుధవారం విశ్మకర్మ లబ్ధిదారులను కలిసి పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులను అభినందిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...చేతి వృత్తిదారులు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ పథకం ను ప్రవేశపెట్టారన్నారు. దశాబ్దాలు గా నిర్లక్ష్యం కు గురైన చేతి వృత్తుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు విశ్వకర్మ ను అందిస్తున్నట్లు తెలిపారు. వృత్తిదారులకు అవసనమైన పనిముట్లు.. నైపుణ్యాభివృద్ధి శిక్షణ తో పాటు ఆర్థిక సహాకారం అందిస్తున్నట్లు తెలిపారు. చేతి వృత్తుల పై ఆధారపడి జీవించే వారి వృత్తికి మరింత ప్రోత్సాహం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. స్వయం ఉపాధి అవకాశాల ను పెంపొందించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ను బలోపేతం చేయటమే మోడీ లక్ష్యం అన్నారు. చేతి వృత్తిదారులు విశ్వకర్మ తో ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు. చేతి వృత్తికి గౌరవం..కార్మికుడు కు భరోసా ఆర్థిక స్వాలంభన లక్ష్యంతో పథకం ను అమలు చేస్తుందన్నారు. కేంద్ర పథకాలు ప్రతీ కుటుంబానికి చేరేలా ప్రజలలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,నాయకులు చావా కిరణ్, అనంతు ఉపేందర్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మన్నె కృష్ణారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, మల్లెబోయిన గోవిందరావు, మల్లికార్జున రావు భాజా రామకృష్ణ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- రెండు, మూడు రోజుల వర్షాలను చూసి అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేయొద్దు
- భూగర్భ జలాలను పొదుపుగా వినియోగిస్తూ త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలి
- ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి
- – మీడియాకు కలెక్టర్ సూచన
- ఎల్‌నినో పరిస్థితులపై కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.ఎల్‌నినో పరిస్థితులు, జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల అంచనాలు, జిల్లాలో నెలకొన్న పరిస్థితులను కలెక్టర్ వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసిన వెంటనే సాధారణ వర్షపాతం ఉంటుందని భావించి రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుకు వెళ్లవద్దని సూచించారు. ఆకాశంలో మేఘాలు ఏర్పడినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు.రైతులు వర్షాలను మాత్రమే కాకుండా భవిష్యత్తులో నీటి లభ్యతను కూడా దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా నీటి ఆధారిత పంటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

**భూగర్భ జలాలు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయి**

గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టాలు సుమారు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయని కలెక్టర్ తెలిపారు. బోర్లు ఉన్నాయనే కారణంతో వ్యవసాయం చేసుకోవచ్చని రైతులు భావించవద్దని సూచించారు. రానున్న నెలన్నర రోజుల్లో భూగర్భ జలాల లభ్యత మరింత తగ్గే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని రైతులు ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైన వనరులని, అందుబాటులో ఉన్న నీటిని ఆచితూచి వినియోగించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే జూలై వరకు అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని అన్నారు.వ్యవసాయ అవసరాలతో పాటు భవిష్యత్తులో ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

**తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుకు ప్రాధాన్యత**

ప్రస్తుతం జిల్లాలో రైతులకు పొద్దు తిరుగుడు,పప్పుధాన్యాలు, కంది, పెసర తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.పప్పు ధాన్యాల విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని అన్నారు.నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని కోరారు.సత్తుపల్లి ప్రాంతంలో రైతులు విస్తారంగా వరి సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అక్కడి రైతులకు ఇప్పటికే పలుమార్లు వరి సాగు చేయవద్దని సూచించామని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిపై వాస్తవ సమాచారాన్ని రైతులకు చేరవేయడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు.వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను మీడియాకు అందించాలి.జిల్లాలో నమోదవుతున్న వర్షపాతం,భూగర్భ జలాల పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని క్రమం తప్పకుండా మీడియాకు అందించాలని కలెక్టర్ సీపీఓను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతపై ప్రజలకు, రైతులకు ఎప్పటి కప్పుడు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో ముందస్తు అవగాహన కల్పించడం ద్వారా అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును నియంత్రించవచ్చని, తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను కొంతమేర నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు.

**వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు**

జిల్లాలో సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో సుమారు 80 వేల మంది రైతులను ఫామ్ పాండ్ల నిర్మాణానికి గుర్తించామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు సుమారు 3 వేల మంది రైతులు ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకారం తెలిపారని,అంగీకారం తెలిపిన రైతుల పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. మిగిలిన రైతులను కూడా ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకరించేలా అధికారులు అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వ భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వర్షాకాలం పూర్తయిన

**తర్వాతే కరువు పరిస్థితులపై నిర్ణయం**

ప్రస్తుతం జిల్లాలో తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని నిర్ధారించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు,నిర్దేశిత విధానాల ప్రకారం వర్షాకాలం పూర్తయిన అనంతరం మాత్రమే వర్షపాతం, పంటల పరిస్థితి, ఇతర సంబంధిత అంశాలను పరిశీలించి తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.అందుబాటులో ఉన్న నీటి వనరులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రైతులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం పాత్రికేయులు ఎల్‌నినో ప్రభావం,వర్షపాతం,భూగర్భ జలాలు,పంటల సాగు,రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు,నీటి సంరక్షణ,తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతుల అభివృద్ధికి కేటీపీఎస్ సహకారం

◆ రూ. 95.90 లక్షల మూడో, తుది విడత నిధుల చెక్కును జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అందజేసిన కేటీపీఎస్ అధికారులు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 12 ,(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధికి కేటీపీఎస్-7వ దశ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 95,90,802ల మూడో , తుది విడత నిధుల చెక్కును కేటీపీఎస్-7వ దశ చీఫ్ ఇంజనీర్ బి. శివరామ్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్‌కు బుధవారం ఐ డి వో సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ సివిల్ విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్ యు. గోపతి పాల్గొన్నారు. కేటీపీఎస్ సీఎస్ఆర్ నిధులతో పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్ నుంచి గిరిజన ప్రాంతమైన జగన్నాధపురం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల్లోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు చేపడుతున్నామని అన్నారు, ఈ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. 2,39,70,802 నిధులను కేటాయించామని, ఇప్పటికే విడతల వారీగా నిధులు విడుదల చేయగా, తాజాగా రూ. 95,90,802ల మూడో, తుది విడత నిధుల చెక్కును జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అందజేశారు.సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు దోహదపడనున్నాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.కేటీపీఎస్-7వ దశ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయితే పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు, విద్యుత్ వెలుగులు అందుబాటులోకి రావడంతో ఆయా ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడనున్నాయి అన్నారు.



## రెంజల్ లో అంబారణాన్నింటిన హర్ ఘర్ తిరంగా యాత్ర

రెంజల్ , ఆగస్టు 12(ప్రజాజ్యోతి): దేశభక్తి నినాదాలతో రెంజల్ మండల కేంద్రం మార్మోగింది.రెంజల్ లో తిరంగా అభియాన్‌లో భాగంగా భారీ జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. స్థానిక సర్పంచ్, తిరుపతి లలితబుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం




గ్రామంలోని ప్రధాన వీధుల గుండా జాతీయ జెండాలను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి మాట్లాడుతూ ఆగస్టు 10 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ప్రతి గుండెల్లో దేశభక్తిని చాటలని విద్యార్థుల్ని కోరారు.ఈ సందర్భంగా రెంజల్ లో హర్ ఘర్ తిరంగా యాత్రను విజయ వంతంగా నిర్వహించి నందుకు అన్ని పాఠశాలల, ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరిబా సరస్సులో బోటు మునక

మొదటిపేజీ తరువాయి..

అతిపెద్ద మానవ నిర్మిత సరస్సు. ఈ ప్రాంతంలో గ్రామీణ ప్రజలు కరిబా పట్టణానికి చేరుకోవడానికి ఈ ఫెర్రీని ఉపయోగిస్తారు. ఈ ప్రయాణానికి సుమారు ఐదు గంటల సమయం పడుతుంది.ప్రాథమిక సమాచారం ప్రకారం, అలలు ప్రమాదకరంగా మారడంతో వెనక్కి తిరిగి వెళ్లమని ప్రయాణికులు కెప్టెన్‌ను కోరినప్పటికీ, అతను వారి మాటను పెడచెవిన పెట్టాడని పలువురు ప్రత్యక్ష సాక్షులు అక్కడి ప్రభుత్వ వార్తా సంస్థకు తెలిపారు. బయలుదేరిన కొద్ది సేపటికే పడవలోని వస్తువులు సముద్రంలో పడిపోవడం మొదలయ్యాయని తెలిపారు. ఓడలోకి నీరు ఉప్పొంగడంతో, భయాందోళనలకు గురైన ప్రయాణికులు తమ సీట్ల కింద ఉన్న లైఫ్ జాకెట్ల కోసం పరుగులు తీయడంతో గందరగోళం చెలరేగినట్లు పేర్కొన్నారు. అయితే, పడవ పైభాగంలో నిలబడటం వల్ల తాము



ప్రాణాలతో బయటపడినట్లు తెలిపారు. జింబాబ్వే, జాంబియా సరిహద్దులో ఉన్న సరస్సు నుంచి మృతదేహాలను వెలికితీసినట్లు పోలీసులు ఎక్స్ వేదికగా తెలిపారు. అయితే ఎంతమంది గాయపడ్డారు లేదా గల్లంతయ్యారనే వివరాలను వారు వెల్లడించలేదు. టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి వివరాలు మాత్రమే పరిగణనలోకి తీసుకున్నందున, అసలు సంఖ్యపై స్పష్టత లేదు. మరోవైపు, స్థానిక పార్లమెంటు సభ్యురాలు ముత్సా మురోంబెడ్జి మంగళవారం ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఫెర్రీ బయలుదేరుతున్నప్పుడు ఒడ్డున ఉన్న ప్రజలు దానికి అభివాదం చేయడం ఆ వీడియోలో కనిపిస్తుంది. పాతదైపోయిన ఆ ఫెర్రీ బలమైన అలలను తట్టుకోగలదా అని కొందరు ఆందోళన వ్యక్తం చేసినట్లు ఆ వీడియో ద్వారా తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఇండోనేషియాలోని బాలి సమీపంలో ఓ పడవలో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, 25 మంది మంటల్లో చిక్కుకుపోయారు. వెంటనే స్పందించిన సహాయక సిబ్బంది, ఇప్పటి వరకు 106 మంది ప్రయాణికులను కాపాడినట్లు అధికారులు పేర్కొన్నారు. బాలిలోని పడాంగ్ బాయి పోర్టు నుంచి లెంబార్ పోర్టుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో పడవలో 131 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. ఓడలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. గాలింపు చర్యల కోసం హెలికాప్టర్‌ను ప్రమాద స్థలానికి పంపించారు. పెద్ద ఎత్తున అలలు ఎగసిపడుతుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. కాగా, పడవలో ప్రయాణికులతో పాటు 44 వాహనాలు, 53 మోటారు సైకిళ్లు ఉన్నాయి. ఈ ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు స్టే

మొదటిపేజీ తరువాయి..



వ్యాజ్యంపై గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. అయితే 4 వారాలైనా కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టుకు తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ, విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

## జీఆర్ఎంబీ ఎజెండాపై తెలంగాణ అభ్యంతరం

### ఎజెండాలో గత అంశాలను తొలగించాలని డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండాపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ నెల 18వ తేదీన జీఆర్ఎంబీ 18వ సమావేశం జరగనుంది. తెలంగాణ ప్రాజెక్టులపై మూడు అంశాలు అజెండాలో పెట్టడంపై అభ్యంతరం తెలిపింది. సమ్మక్క బ్యారేజీకి అనుమతులు నిలిపివేయాలనే అంశాన్ని తొలగించాలని కోరింది. తెలంగాణ ప్రాజెక్టుల టిఎసి అనుమతుల వివరాల అంశం కూడా వద్దని తెలిపింది. సిడబ్ల్యూసి తదితర సంస్థలు ఇచ్చిన అనుమతుల సమీక్ష అంశంపైనా ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశాలపై ఇప్పటికే జీఆర్ఎంబీలో విస్తృతంగా చర్చించామని వెల్లడించింది. గతంలో ఏపీ అభ్యంతరాలను సిడబ్ల్యూసి పరిశీలించి తిరస్కరించిందని తెలంగాణ సర్కార్ వాదించింది. సిడబ్ల్యూసి అవార్డు, మార్గదర్శకాల ప్రకారమే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. మూడు అంశాలను అజెండా నుంచి డ్రాప్ చేయాలని జీఆర్ఎంబీకి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సవరించిన అజెండా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే ఈ ఎజెండాపై వారం క్రితమే మాజీమంత్రి హరీష్ రావు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అజెండా అంశాలను ఎలా అంగీకరిస్తారని ప్రశ్నించారు.

## ఎన్డీఎస్ఏ సూచనలు

# పాటించాలి

మొదటిపేజీ తరువాయి..

విషయంలో ఎన్డీఎస్ఏను సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 9 పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలుంటే వాటి పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని తెలంగాణ రైతాంగానికి సాగునీటి భద్రత కల్పిస్తూ, రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

మరోవైపు తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించడానికి వార్ధా - వెయిన్‌గంగ నదులు కలిసే ప్రాంతమే అత్యంత అనువైనదని సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) వెల్లడించింది. ఇక్కడ 150 మీటర్ల పూర్తి స్థాయి నీటి మట్టంతో 6.517 జరిపి అంతర్రాష్ట్ర బోర్డు ఏర్పాటు చేశారు. అయినా తుది నిర్ణయానికి రాలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా చర్చలు జరిగినప్పటికీ 148 మీటర్ల ఎత్తుకే పరిమితం చేయాలని మహారాష్ట్ర సూచించింది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించే బ్యారేజీ నుంచి 71.5 కి.మీ. దూరం కాలువ పనులను ప్రాణహిత - చేవెళ్లలో భాగంగా చేపట్టారు. 71.5 కి.మీ. నుంచి



అధికారులకు సీఎం సూచించారు. పలు ప్రాజెక్టుల కింద ఒకట్రెండు గ్రామాల్లోని కొన్ని వ్యవసాయ భూములకు పెండింగులో ఉన్న పరిహారం వెంటనే చెల్లించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు, పరిహారం, పునరావాసానికి సంబంధించి వాస్తవ నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సీఎం సూచించారు. ఈ పనులు పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపునకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్‌ను నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు. నీటిపారుదల శాఖపై నిర్వహించిన సమీక్షలో పాల్గొని ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో చర్చించాను. పెండింగ్ పనులను వేగవంతం చేయడంతో పాటు, నీటి లభ్యత, ప్రాజెక్టుల నిర్వహణ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించాను. రైతులకు సాగునీరు అందేలా, ప్రతి ఎకరాకు నీటి భరోసా కల్పించే దిశగా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించాను.

కి.మీ. పొడవుతో బ్యారేజీ నిర్మించడం వల్ల గేట్ల నిర్వహణ సులభంగా ఉంటుందని పేర్కొంది. వన్యమృగ సంరక్షణ ప్రాంతంలోనూ ఎలాంటి ముంపు ఉండదని స్పష్టం చేసింది. మొత్తం ముంపులో 68 శాతం నదీ గర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని వెల్లడించింది. బ్యారేజీని ఎక్కడ నిర్మించాలన్న విషయంపై నాలుగు ప్రత్యామ్నాయాల గురించి డీపీఆర్‌లో పేర్కొనడంతో పాటు ఇందులో వార్ధా - వెయిన్‌గంగ కలిసే ప్రాంతం వద్ద బ్యారేజీకి సిఫార్సు చేసింది. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్ల బ్యారేజీకి నీటిని మళ్లించి అక్కడి నుంచి ప్రస్తుతమున్న లిఫ్టుల ద్వారా ఎల్లంపల్లికి ఎత్తిపోయడం, 5.85 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించేలా తయారు చేసిన డీపీఆర్ ప్రకారం పథకం నిర్మాణ వ్యయం రూ.12,085 కోట్లుగా తెలిపారు. 2025-26 ధరల ఆధారంగా ఈ అంచనాను రూపొందించారు. ఈ పథకానికి సంబంధించిన డీపీఆర్‌ను కన్సల్టెన్సీ సంస్థ నీటిపారుదల శాఖకు అందజేసింది. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. ఉమ్మడి ఏపీలో తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల పూర్తి స్థాయి నీటిమట్టంతో బ్యారేజీ నిర్మించి 160 టీఎంసీల నీటిని మళ్లించి చేవెళ్ల వరకు సరఫరా చేసేలా ప్రాణహిత-చేవెళ్లను చేపట్టారు. 28 ప్యాకేజీలుగా పనులను విభజించి టెండర్లు ఖరారు చేశారు. కొన్ని పనులు కూడా మొదలుపెట్టారు. దీనిలో భాగంగానే బ్యారేజీ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు ఎల్లంపల్లికి లిఫ్టు ద్వారా ఎత్తిపోసేలా ప్రణాళికలు రచించారు. ఇందులో భాగంగా 40 కి.మీ. వరకు కాలువ పనిని గతంలో చేపట్టారు. ఈ కాలువను 76.65 కి.మీ. వరకు పొడిగించాలి, తర్వాత 20.9 కి.మీ. దూరం టన్నెల్ తవ్వకం ఉంటుంది. ఆ తర్వాత 8.25 కి.మీ. గ్రావిటీ కాలువ తవ్వి సుందిళ్ల బ్యారేజీకి మళ్లిస్తారు.

సుందిళ్ల బ్యారేజీకి ఎగువన మూడు కి.మీ. దూరంలో ఫోర్‌షోర్‌లో ఈ నీరు కలుస్తుంది. సుందిళ్ల నుంచి ప్రస్తుతం ఉన్న లిఫ్టు ద్వారానే ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోస్తారు. ప్రాణహిత నుంచి 20 టీఎంసీలు వినియోగించుకొనేలా ఇప్పటికే ఆమోదించిన నీటితో పాటు నికర జలాల్లోనే మరో 57.086 టీఎంసీలు కలిపి 77.086 టీఎంసీలు మళ్లించాల్సి వస్తుందని, అయితే 80 టీఎంసీలు మళ్లించేలా నిర్ణయించినట్లు డీపీఆర్ పేర్కొంది. గతంలో వార్ధా - వెయిన్‌గంగ కలిసిన తర్వాత 1.5 కి.మీ. దిగువన 3.4 కి.మీ. పొడవుతో బ్యారేజీ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. దీనివల్ల చప్రాల వన్యమృగ సంరక్షణ ప్రాంతం ముంపునకు గురవుతుంది. దీంతో పాటు మరో మూడు ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించి చివరకు వార్ధా - వెయిన్‌గంగ కలిసే చోట బ్యారేజీ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. 62,232 క్యూసెక్కుల వరద ప్రవాహం వెళ్లేలా వెయిన్‌గంగకు 77 గేట్లు, వార్ధాకు 60 గేట్లతో డిజైన్ చేశారు.

## నేటినుంచి శ్రావణ మాసం ప్రారంభం

యాదగిరిగుట్ట,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసం విశిష్టమైనదిగా భావిస్తారు. చాంద్రమానం ప్రకారం.. తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. పౌర్ణమి తిథి రోజు



చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు కాబట్టి ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. అలాగే.. స్థితికారుడైన శ్రీ మహావిష్ణువు జన్మ నక్షత్రం కూడా శ్రావణ నక్షత్రం కాబట్టి శ్రావణ మాసం అని కూడా వచ్చిందని చెబుతారు. ఈ మాసంలో చేసే పూజలు ఎంతో విశిష్టమైనవిగా హిందు ఆచారాన్ని పాటించే వారి నమ్మకం. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణ మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘసుమంగళీ ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పురాణోక్తి.. తిథులతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణ మాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణ మాసంలో శివ కేశవులను నిష్ఠతో, అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈమాసంలో ప్రతి రోజూ విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని నమ్మకం. వివాహాది శుభకార్యాలకు, మంగళ గౌరీ నోములకు, వరలక్ష్మి వ్రతానికి, అన్నాచెల్లెళ్ల బంధాన్ని ముడివేసే రాఖీ పౌర్ణమి వంటి పండుగలకు శ్రావణ మాసం పెట్టింది పేరు. తెలుగు పంచాంగం ప్రకారం ఐదో మాసమైన శ్రావణ మాసంలో పండుగలు, వ్రతాలతో పాటు శుభకార్యాలు కూడా ఎక్కువగానే జరుగుతాయి. అందుకే శ్రావణ మాసాన్ని శుభాల మాసమని అంటారు. శుభాల మాసమైన శ్రావణ మాసంలో పౌర్ణమి నాటి చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ మాసానికి శ్రావణ మాసమని పేరు వచ్చింది. హిందూ సంప్రదాయం ప్రకారం శ్రావణ మాసంలో ఏ పని చేసినా శుభకరమని భావిస్తారు. శ్రావణంలో రానున్న పుణ్య తిథులు - పండుగలు ఇలావున్నాయి. ఆగస్టు 13, గురువారం నుంచి శ్రావణ మాసం ప్రారంభం అవుతుంది. ఆగస్టు 13, గురువారం శ్రావణ శుద్ధ పాడ్యమి: శ్రావణ మాసం ప్రారంభంగస్టు 14, శుక్రవారం శ్రావణ శుద్ధ విదియ చంద్రోదయం, శ్రావణ మాసం మొదటి శుక్రవారం, ఆండాళ్ తిరు నక్షత్రం, ఆండాళ్ తిరుపురంగా భావిస్తారు. ఆగస్టు 15, శనివారం శ్రావణ శుద్ధ తదియ. శ్రీనివాసుడికి ఇష్టమైన రోజు. ఆగస్టు 16, ఆదివారం, శ్రావణ శుద్ధ చవితి: నాగ చతుర్థి, కశ్యప మహర్షి జయంతి కూడా. ఆగస్టు 17, సోమవారం, శ్రావణ శుద్ధ పంచమి: నాగ పంచమి, గరుడ పంచమి, సింహ సంక్రమణం, శృంగేరి శ్రీ విధుశేఖర భారతీతీర్థ స్వామి వారి జన్మదినం, నారాయణ వనం శ్రీ వీరభద్ర స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఆగస్టు 18, మంగళవారం శ్రావణ శుద్ధ షష్టి: కల్కి జయంతి. ఆగస్టు 21, శుక్రవారం శ్రావణ శుద్ధ నవమి: శ్రీ వరలక్ష్మి వ్రతం, శ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి, తిరుచానూరు శ్రీ పద్మావతి తాయారు అమ్మవారి సన్నిధిలో వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహిస్తారు. ఆగస్టు 22, శనివారం శ్రావణ శుద్ధ దశమి: తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ జరుగనుంది. ఆగస్టు 23, ఆదివారం శ్రావణ శుద్ధ ఏకాదశి: సర్వ ఏకాదశి, శ్రావణ పుత్రదా ఏకాదశి అని కూడా అంటారు. ఆగస్టు 25, మంగళవారం శ్రావణ శుద్ధ త్రయోదశి: తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు సమాప్తి, పక్ష ప్రదోషం, భౌమ ప్రదోషం. ఆగస్టు 26, బుధవారం శ్రావణ శుద్ధ చతుర్దశి: ఓనం పండుగ, రుగ్వేదీనాం ఉపాకర్మ, నారాయణ వనం శ్రీ వీరభద్ర స్వామివారి బ్రహ్మోత్సవాలు సమాప్తి కానున్నాయి. ఆగస్టు 28, శుక్రవారం శ్రావణ శుద్ధ పౌర్ణమి: రాఖీపౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, వైఖానస మహాముని జయంతి, హయగ్రీవ జయంతి, శ్రావణాల పౌర్ణమి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి తిరు నక్షత్రం, మృకండ మహర్షి జయంతి కూడా.

## సీఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

మొదటిపేజీ తరువాయి..

విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



## షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే

# నష్టపోతాం

మొదటిపేజీ తరువాయి..

నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండని సూచించారు. ఇటీవల కాలంలో మోదీ జెన్‌జీ యువతతో కనెక్ట్ అయ్యేలా తన సోషల్ మీడియా యాక్టివిటీలో మార్పులు చేసుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్ఫీ వీడియోలను పోస్టు చేస్తున్నారు. యువత వాడే భాషను ఉపయోగిస్తున్నారు. అదే సమయంలో రీల్స్‌కే పరిమితం కాకుండా కెరీర్‌పైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఇదిలా ఉంటే.. కోవింద్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం దిల్లీలో జరిగింది.

## మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

మొదటిపేజీ తరువాయి..

రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారర విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967